# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 13 | సంచిక: 9 | సెప్టెంబరు 2024 | వెల: రూ. 5/-



అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఫోటో జర్నలిస్టులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు




జర్నలిస్టులకు ఇంటిస్థలాలు కేటాయించిన సమావేశంలో మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



విశాఖపట్నంలో జర్నలిస్టుల
సమస్యలపై మానవ వనరులు,
ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కు
వినతిపత్రం అందజేసిన ఫెడరేషన్
కార్యదర్శి జి.శీనుబాబు

గుంటూరు జిల్లా
పాతబొమ్మపాలెంలో ఫెడరేషన్
ఆధ్వర్యంలో వరదబాధితులకు
తెనాలి నియోజకవర్గ కమిటీ
నిత్యావసరాలు, కాయగూరలు
పంపిణీ చేసిన దృశ్యం





జర్నలిస్టులకు ఇంటిస్థలం కేటాయించాలని కోరుతూ సచివాలయంలో ఆగస్టు 26న రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 13 ఆగస్టు 2024 సంచిక: 8**

## లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| చిత్తూరు జిల్లాలో కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు ............. | 4 |
| అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం ............ | 5 |
| ఉపాధి అవకాశాలకు సోషల్ మీడియా ............................... | 6 |
| మీడియా స్వేచ్ఛను పరిరక్షించండి....................... | 7 |
| జర్నలిస్టుల సమస్యలపై లోకేష్‌కు వినతి ............ | 8 |
| మహిళా జర్నలిస్టులపై దాడులు, ట్రోల్స్ ఆపండి......................... | 10 |
| వరద బాధితులకు నిత్యావసరాలు ...................... | 13 |
| 185 ఫోటోగ్రఫీ దినోత్సవం ................................. | 14 |
| జర్నలిస్టులకు విహెచ్, బొమ్మారెడ్డి అవార్డులు ---------------- | 16 |
| ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిన్న పత్రికల సంఘం ఏర్పాటు ..................... | 17 |
| ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో చెక్కుల పంపిణీ ....... | 18 |
| చికాగోలో గాంధీ, జిన్నా, ముజిబుర్ రెహమాన్ కలిస్తే ఇట్లుంటది ..... | 28 |



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

**డిజైనర్:**



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P.

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# స్వప్రయోజనాలకే పాలకుల పెద్దపీట!

సోషల్ మీడియా విస్తృతి ఎంతగానో పెరిగింది. ప్రపంచంలో జరిగే అనేక విషయాలు ఎప్పటికప్పుడు తెలిసే వీలు పెరిగింది. దానితో పాటు విభిన్న అభిప్రాయాలు, విశృంఖల ధోరణి కూడా పెరిగింది. సమాచార ప్రభంజనం సకల అభిప్రాయాల సమాహారంతో ఏది నిజమో కాదో తెలియని విచిత్రమైన స్థితి. నిర్భయ లాంటి చట్టం రూపుదిద్దుకోవడంలో సోషల్ మీడియా పాత్ర ఎంతగానో ఉంది. అదేసమయంలో రాజకీయ వ్యవస్థలు సోషల్ మీడియాను తమకు అనుకూలంగా వినియోగించుకునేందుకు వేస్తున్న వన్నెలు, చిన్నెలు అన్నీఇన్నీ కావు. అధికారంలో ఉన్న పార్టీలు ఈ అవకాశాన్ని మరింతగా వినియోగించుకుంటున్నాయి. అందుకు అతిపెద్ద ఉదాహరణ ఇటీవల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సోషల్ మీడియా ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన పథకం. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సోషల్ మీడియాకు సంబంధించి ఒక విధానాన్ని రూపొందించి క్యాబినెట్ ఆమోదించింది. సోషల్ మీడియా ద్వారా సమాజంపై ప్రభావం కలిగించే ప్రభావశీలురు, సోషల్ మీడియా గ్రూపుల ద్వారా తమను పెద్దసంఖ్యలో అనుసరించేవారిని ఆకట్టుకుని ప్రభుత్వ అనుకూల ప్రచారానికి వినియోగించుకునే ఎత్తుగడ వేసింది. ప్రభుత్వ పథకానికి ఆకర్షితులై సోషల్‌మీడియాలోని యూట్యూబర్లు పెద్దసంఖ్యలో ప్రభుత్వ అనుకూల ప్రచారానికి నడుం బిగిస్తారు. ఈ పథకం అక్కడ విజయవంతమైతే ఇతర రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు కూడా ఇదే బాట పట్టే వీలున్నది. మరోపక్క ఈ పథకంలో దేశ వ్యతిరేక, సమాజ వ్యతిరేక పోస్టులు పెట్టేవారిని శిక్షించే నిబంధన పెట్టారు. కానీ ఏది దేశ, సమాజ వ్యతిరేకమనేది స్పష్టంగా నిర్వచించనందున ప్రభుత్వం తమకు వ్యతిరేకమైన ప్రతి అంశాన్ని ఈ నిబంధన కింద వినియోగించుకునే వీలుంది. యువతకు ఉపాధి కల్పించేందుకు ఉత్పాదక రంగాలపై అధిక శ్రద్ధ, దృష్టి సారించాల్సిన ప్రభుత్వాలు తమ తాత్కాలిక స్వప్రయోజనాల సాధనకు మాత్రమే ప్రయత్నించడం అధికారంలో ఉన్నవారి హ్రస్వదృష్టికి నిదర్శనంగా చెప్పవచ్చు. ఇప్పటికే మీడియా విస్తృతి పెరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా మరింత త్వరితంగా సమాచార చేరవేత సాధ్యమవుతోంది. ఈ పరిస్థితుల్లో వాస్తవ సమాచారం మాత్రమే ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సరైన మార్గనిర్దేశనం చేసేందుకు వీలైన నిబంధనలను, మార్గదర్శకాలను మీడియా కోసం ఏర్పరచాలి. ఈ రంగంలో పనిచేస్తున్నవారందరినీ ఒకే గొడుగు కిందకు తెచ్చి సమాజ పురోభివృద్ధికి ఏ విధంగా ఉపయోగపడగలరో చూడడమే కాక వారి జీవన స్థితిగతులను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగిపోయేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలి. ఆ వైపుగా దృష్టి సారించాల్సిన ప్రభుత తమ అధికారాన్ని కొనసాగించుకునేందుకు మాత్రమే పరిమితం కావడం విచారకరం. సమాజంలోని అన్ని వర్గాల ప్రగతి సాధన, పురోభివృద్ధి చూసేందుకు ఉద్దేశించిన ప్రభుత్వాలు ఆ బాధ్యత నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. వ్యాపార ధోరణి, కార్పొరేటీకరణ ప్రభావం చేపట్టిన ప్రతి పనిలో కనిపిస్తున్నది. ఈ ధోరణికి చరమగీతం పాడి సమాజహితం కోరే దిశగా సాగాల్సిన అవసరం ఉంది.



# చిత్తూరు జిల్లా కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు

చిత్తూరులో ఆగస్టు 28వ తేదీ జిల్లాలోని ఏడు నియోజకవర్గ కేంద్రాల నుంచి హాజరైన జర్నలిస్టులతో జిల్లా మహాసభ నిర్వహణకు సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి చర్చించింది. చిన్న జిల్లాలు ఏర్పడిన తరువాత జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వీలుగా జిల్లా మహాసభ నిర్వహించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సమావేశం నిర్ణయించింది. ఈ నిర్ణయాలు అమలుచేసేందుకు వీలుగా ఒక కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుంటే పనులు సులువుగా ముందుకు సాగుతాయని సమావేశం అభిప్రాయపడింది. ఆ మేరకు నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఏడు నియోజకవర్గాలకు చెందిన ప్రతినిధులతో కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. మహాసభ నిర్వహణ బాధ్యతలను ఈ కమిటీ చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆ బాధ్యతలను సమావేశం వారికి అప్పగించింది. జర్నలిస్టుల సమస్యలపై చర్చించిన సమావేశం జర్నలిస్టుల ఆరోగ్యబీమా ఎలాంటి జాప్యం లేకుండా ప్రతియేటా కొనసాగించేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరింది. అర్ధంతరంగా నిలిపివేసిన సమగ్ర బీమా పథకాన్ని కొనసాగించేందుకు తగిన నిర్ణయం తీసుకోవాలని లేదా దాని స్థానంలో కార్మిక బీమా పథకం అమలు చేసేందుకు వీలుగా అసంఘటిత రంగంగా కొనసాగుతున్న జర్నలిస్టులను కార్మిక సంక్షేమ బోర్డులో భాగస్వాములను చేయడం ద్వారా ఆ సదుపాయాలను పొందే వీలు కల్పించాలని సమావేశం ప్రతిపాదించింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జర్నలిస్టులు పెన్షన్ సదుపాయం పొందుతున్నారని, కానీ ఈ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆ సదుపాయం లేకుండా పోయిందని, జర్నలిస్టులకు పెన్షన్ ఇచ్చేందుకు గల అవకాశాలను అధ్యయనం చేయాలని కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటిస్థలం ఇస్తామని దరఖాస్తులను స్వీకరించిందని, కాని ఆచరణకు నోచుకోలేదని, సుదీర్ఘకాలంగా రావణకాష్టంలా మారిన ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ చొరవ చూపాలని కోరారు.

**కన్వీనింగ్ కమిటీ**

ఏపీడబ్ల్యూజేఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ గా కడియాల వరదరాజులు (సూర్య) కో కన్వీనర్లుగా ఆర్ చంద్ర (వార్త) పూతలపట్టు, ఎస్ సలీం (ఎన్టీవీ) పుంగనూరు, నీరజాక్షలు (టీవీ9) గంగాధర నెల్లూరు, కుమార్ (హెచ్ఎంటీవీ) కుప్పం, జయ ప్రకాష్ (మహా టీవీ) చిత్తూరు, భాగ్యరాజ్ (ప్రజాశక్తి) నగరిలను సమావేశం నిర్ణయించింది.



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం



**తెలంగాణ ముఖ్యమంత్రి**
**రేవంత్‌రెడ్డి**

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో సెప్టెంబరు 8వ తేదీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. “గతంలో జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అలా వ్యవహరించినప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. మా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. వృత్తిపరమైన గౌరవం మనకు మనవే పెంచుకోవాలి”.

“గతంలో అసెంబ్లీ జరిగినప్పుడు జర్నలిస్టులను లోపలికి అనుమతించలేదు. మా ప్రభుత్వం వచ్చాక స్పీకర్‌కు నేనే అసెంబ్లీ లోపలికి జర్నలిస్టులను అనుమతించాలని కోరా. ఏ వర్గంలో అయినా కొందరు చేసే పని వల్లనే ఇబ్బంది కలుగుతోంది. గతంలో సచివాలయానికి వెళ్లేందుకు మాకే అనుమతి లేదు. కొంత మందికి పాస్‌లు ఇచ్చి లోపలికి రప్పించి ఇబ్బంది కలిగిస్తున్నారు. అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉంది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు, ఇళ్ల పట్టా, హెల్త్ కార్డు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. వ్యవస్థల మీద నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్ను మూశారు. అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన విలువలను పాటించడమే కాక వాటిని అతిక్రమించేవారి పట్ల ఎటువంటి వైఖరి అనుసరించాలో సూచించాలని కోరారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.



# ఉపాధి అవకాశాలకు సోషల్ మీడియా

ఉపాధి అవకాశాలను యువతకు కల్పించేందుకు ప్రభుత్వం పలు రకాల కార్యక్రమాలను వ్యవసాయిక, పారిశ్రామిక, సేవారంగాలకు ప్రాధాన్యం ఇస్తుంది. వీటికి తోడుగా మీడియాను కూడా ఎంచుకోవడం విశేషం. ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలు ప్రజల్లోకి చొచ్చుకుపోయేందుకు, ఆ పథకాలను వారు వినియోగించుకునేందుకు వీలుగా జరిగే ప్రచారం ద్వారా సోషల్ మీడియా రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక విధానానికి రూపకల్పన చేసింది.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం 2024 సోషల్ మీడియా పాలసీని తీసుకొచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28న ఉత్తరప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలియజేసింది. ఈ సోషల్ మీడియా పాలసీ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సోషల్ మీడియా విదానం వల్ల ఆ రాష్ట్రానికి చెందిన ఉత్తరప్రదేశ్ వాసులు ఆ రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో ఉన్నవారు కూడా ఈ విధానం వల్ల లబ్ధి పొందే అవకాశం ఉంటుందని పేర్కొంది.

**సోషల్ మీడియా విధానంలోని ప్రధాన అంశాలు**

ఈ విధానం ఫలితంగా సోషల్ మీడియా రంగంలో పనిచేసేవారు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేవారిని రెండు ప్రధాన విభాగాలుగా పరిగణించింది. అందులో సమాజాన్ని ప్రభావితం చేసేవారు, వివిధ సోషల్ మీడియా విభాగాల్లో సభ్యులుగా ఉండి వారిని అనుసరించే విధంగా చేసుకునే శక్తివంతులు. ఈ రెండు విభాగాల్లో వారు కలిగించే ప్రభావాన్ని బట్టి ఒక్కోరంగంలో నాలుగు విభాగాలుగా చేశారు. అందులో ప్రభుత్వ పథకాలను, ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు, అనుకూలంగా ప్రభావం కలిగించే వారు అత్యధికంగా నెలకు 8 లక్షల రూపాయలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

ఫేస్బుక్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, ఎక్స్‌లో అకౌంట్ ఉండి వారిని అనుసరించేవారి సంఖ్య ఆధారంగా నాలుగు విభాగాలుగా చేశారు. ఈ నాలుగు విభాగాల కింద నెలకు ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, రెండు లక్షలు సంపాదించే అవకాశం ఉంది.

వీడియోలు, పోస్టులు, రీల్స్, ట్వీట్లు చేసి ప్రభావితం కలిగించేవారికి సంబంధించి మరో నాలుగు విభాగాలు చేశారు. అందులో అత్యధికంగా ఎనిమిది లక్షలు, ఏడు లక్షలు, ఆరు లక్షలు, నాలుగు లక్షలు నెలకు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఈ మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షించేందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఒక డిజిటల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తుంది.

## ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ కొత్త విధానం

అదే సమయంలో ఈ విధానం మరికొన్ని అంశాలపై కూడా దృష్టి కేంద్రీకరించింది సోషల్ మీడియా కంటెంట్ లో అభ్యంతరకరమైనటువంటి అంశాలను ప్రసారం చేసి వారికి వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉన్నది దేశ వ్యతిరేక, సమాజ వ్యతిరేక, తప్పుడు వార్తలు తదితర అంశాలపై ప్రసారమయ్యే పోస్టులకు సంబంధించి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది వారిని మూడేళ్ల నుంచి జీవిత ఖైదు విధించేందుకు అవకాశం ఉంటుంది.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఈ సోషల్ మీడియా విధానంపై ఇప్పటికే సానుకూల, వ్యతిరేక ప్రచారం ప్రారంభమైంది.ఒక వర్గం ఈ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తుండగా మరికొంతమంది సానుకూలంగా స్పందిస్తున్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు క్యాన్సర్ నియంత్రణ ఉచిత వ్యాక్సిన్ శిబిరం

విశాఖపట్నం జిల్లాలో ఆర్థికంగా వెనుకబడ్డ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు చెందిన 9 నుండి 14 ఏళ్ల లోపు ఆడపిల్లలకు ది హ్యూమన్ పాపిలోమా వైరస్ నియంత్రణ వ్యాక్సిన్ వేసేందుకు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ ముందుకు వచ్చారు. సుమారు నాలుగు వేల రూపాయల విలువ గల ఈ వ్యాక్సిన్ను రెండు డోసుల్లో తొలి దశలో 50మంది ఆడపిల్లలకు వేస్తారు. ఆడపిల్లలు పెద్దయ్యాక గర్భాశయ క్యాన్సర్ నియంత్రణకు ఈ వ్యాక్సిన్ ఉపయోగపడుతుంది ఆసక్తిగల జర్నలిస్టులు తమ పిల్లల వివరాలను 9849147350 మరియు 9848291749 సెల్ నంబర్లకు తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ ఒక ప్రకటనలో కోరింది.

# మీడియా స్వేచ్ఛను పరిరక్షించండి!

**కొత్తగా కొలువుతీరిన లోక్‌సభలోని సభ్యులకు మీడియాలోని పరిస్థితిని తెలియజేసి పత్రికాస్వేచ్ఛను కాపాడేందుకు తీసుకోవలసిన అంశాల గురించి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు (డి.యు.జె), ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) సంయుక్తంగా రూపొందించిన విజ్ఞప్తిని 2024 ఆగస్టు 9న అందజేయడం జరిగింది. ఆ విజ్ఞప్తి తెలుగు ప్రతిని తెలుగు రాష్ట్రాల్లోని జర్నలిస్టుల కోసం అందజేస్తున్నాం.**

# పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు చార్టర్

ప్రియమైన సర్/మేడమ్,

18వ లోక్‌సభ ఏర్పడి తొలి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. 16వ, 17వ లోక్‌సభలా కాకుండా సభ, ఏ పార్టీకి సొంతంగా మెజారిటీ లేదు. దేశంలో మళ్లీ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఉంది. ప్రొఫెషనల్ జర్నలిస్టుల కార్మిక సంఘాలుగా దేశ ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇచ్చారని మేము నమ్ముతున్నాం. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా, జర్నలిజం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని మనందరికీ తెలుసు. దురదృష్టవశాత్తు, గడిచిన పదేళ్లలో భావ ప్రకటనా స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛపై దాడులు పెరిగాయి. మన ప్రజాస్వామ్య సంప్రదాయాలను పునరుద్ధరించేందుకు ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇచ్చినప్పటికీ, మీడియాపై దాడి నిరాటంకంగా కొనసాగుతోంది. పత్రికా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్యలపై మీరు దృష్టిసారించాలని ఈ అంశాలను మేము మీ దృష్టికి తీసుకువస్తున్నాం. వీటిని పార్లమెంటులో ప్రస్తావించాలని కోరుతున్నాం.

1. గత కొన్ని సంవత్సరాలుగా మీడియాకు పార్లమెంటుకు ఆచరణాత్మకంగా ప్రవేశం లేకుండా పోయింది. పార్లమెంట్ హౌస్ నుంచి కొవిడ్ జాగ్రత్తల పేరుతో ఆంక్షలు ఆరంభమయ్యాయి. గతంలో ఒక్కో మీడియా సంస్థ ఐదుగురు జర్నలిస్టులను పంపేది. ఇప్పుడు అది తాత్కాలిక పాసులతో ఇద్దరికి పరిమితం చేశారు. ఏళ్ల తరబడి సుదీర్ఘమైన జర్నలిస్టు అనుభవం, విశిష్ట పాత్రికేయులుగా ఉన్నవారికి ముందుగా దరఖాస్తు చేసుకున్న ప్రాతిపదికపై చాలా తక్కువ పాసులు ఇచ్చారు, దీనికోసం కూడా పలుమార్లు ఆందోళనలు చేయాల్సి వచ్చింది.

తక్షణమే మీడియాలోని జర్నలిస్టులకు పార్లమెంటులో ప్రవేశించేందుకు అనుమిస్తూ పాసులు పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని, పార్లమెంటు అధికార యంత్రాగానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పార్లమెంటుతో పాటు సెంట్రల్‌హాల్‌లో ప్రవేశం ఉన్న ఆంక్షలను పునఃపరిశీలించి జర్నలిస్టులను అనుమతించాలని కోరుతున్నాం.

2. కేబుల్ టెలివిజన్ స్థానంలో రూపొందిస్తున్న బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (నియంత్రణ) బిల్లు, 2023 ముసాయిదా చాలా ఆందోళన కలిగిస్తుంది. గతేడాది ప్రభుత్వం విడుదల చేసిన మొదటి ముసాయిదాలో అనేక క్రూరమైన నిబంధనలున్నాయి. కార్పొరేట్ సంస్థల వత్తిడుల మేరకు ఇప్పుడు కేంద్రం దీన్ని మరింత కఠినతరం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆ మేరకు చిత్తుప్రతుల పంపిణీ జరుగుతున్నట్టు సమాచారం ఉంది. ఈ బిల్లుపై ఇంతవరకు జర్నలిస్టులతో చర్చలు జరగలేదు. ఇది కేవలం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ వంటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు మాత్రమే పరిమితం కాదు. ఆన్‌లైన్‌లో వార్తలు, సమకాలీన అంశాలపై విశ్లేషణలను అందించే వ్యక్తులు, యూట్యూబ్, వాట్సప్ వంటి ప్లాట్‌ఫారాలను కూడా ప్రభావితం చేస్తుంది. వార్తలు, సమకాలీన అంశాలపై వ్యాఖ్యలకు సంబంధించి గుత్తపెత్తనం చేసే సంస్థలకు సంబంధించిన ప్రధాన అంశంపై మౌనం వహించింది. ఈ బిల్లులో ప్రతిపాదిస్తున్న స్వయం నియంత్రణ నెట్‌వర్క్‌తో పాటు అంతర్గత సమాచార మూల్యాంకన కమిటీ ఏర్పాటు ఖర్చుతో కూడుకున్నందున వ్యక్తులు, చిన్న సంస్థలు ఈ పోటీ తట్టుకుని నిలబడలేవు. అంతిమ నిర్ణయాధికార సంస్థ బ్రాడ్‌కాస్టింగ్ అడ్వైజరీ కౌన్సిల్ 90 శాతం మంది ప్రభుత్వాధికారులతో పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటుంది. అన్నింటినీ మించి అత్యంత కీలకమైన అంశమేమంటే ఎప్పటికప్పుడు

కార్యక్రమాల కోడ్‌ను ప్రభుత్వమే సూచిస్తుంది.

ఈ వివాదాస్పద బిల్లుపై పబ్లిక్ డొమైన్‌లో చర్చ జరగాలి. ఇందులోని భాగస్వామ్య పక్షాలన్నింటితో పాటు జర్నలిస్టు సంఘాలను సంప్రదించి పార్లమెంటుకు జవాబుదారీగా ఉండేట్టు చూడాలి. వృత్తిపరమైన నిపుణులతో కూడిన స్వతంత్ర మీడియా కౌన్సిల్ ఏర్పాటుచేసి ఈ రంగ కార్యకలాపాలను నియంత్రించే విధంగా చూడాలి.

3. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపరచబడిన అన్ని భాషలను సమానంగా ప్రోత్సహించాలి, అభివృద్ధి చేయాలి. లోక్‌సభ సెక్రటేరియట్ ఈ విధానాన్ని తుంగలో తొక్కుతోంది. గత సంవత్సరం నుంచి పూర్తి ప్రొసీడింగ్‌ల కోసం టూ వే సైమల్టేనియస్ ఇంటర్‌ప్రెటేషన్‌ను ప్రారంభించింది. కానీ 10 భాషలకు మాత్రమే ఈ సదుపాయం సంసద్ టివి వీక్షకులకు విస్తరించనున్నట్లు సమాచారం. అయితే, సెక్రటేరియట్ రాజ్యాంగంలో పేర్కొన్న మొత్తం 22 భాషల్లో సాధారణ వ్యాఖ్యాతలను సక్రమంగా ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలి. కానీ ఈ విధంగా పార్లమెంటేరియన్లు, జర్నలిస్టులు, వీక్షకులను సచివాలయం పది భాషలకు పరిమితం చేస్తోంది. భారతీయుల మధ్య విభజనను సృష్టించి ఇతర భాషలవారు హిందీ లేదా ఆంగ్లంపై ఆధారపడట్లు చేస్తోంది. లోక్ సభలో సభ్యులు ఐదు భాషలవారు మాత్రమే తమ మాతృభాషలో మాట్లాడగలిగే సదుపాయం ఉంది. ఇతర అన్ని భాషల సభ్యులు ఇరవై నాలుగు గంటల నోటీసు తరువాత మాత్రమే ఈ సదుపాయం పొందగలరు.

4. జర్నలిస్టులు, ప్రెస్ కార్మికుల కోసం చివరి ఆరవ వేజ్ బోర్డు జస్టిస్ మజితియా వేజ్ బోర్డ్ సిఫార్సులను కేంద్రం ఆమోదించి 13 సంవత్సరాలు అయింది. కేంద్రం మరొక వేజ్ బోర్డును ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇది చాలా మంది జర్నలిస్టులు, ప్రెస్ కార్మికుల జీవితాలపై ప్రభావం చూపుతోంది. అంతేకాకుండా గత వేతన అవార్డులకు సంబంధించి జర్నలిస్టులు ఇతర వార్తాపత్రిక ఉద్యోగులు కోర్టుల్లో కేసులు దాఖలు చేసి కొట్టుమిట్టాడుతున్నారు. వీటి సత్వర పరిష్కారానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడం అత్యవసరమని డిమాండ్ చేస్తున్నాం. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రింట్ మీడియాలో దిగజారుతున్న పరిస్థితులను మెరుగుపరచడానికి తాత్కాలిక భృతి ప్రకటించాలని కోరుతున్నాం. ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తడానికి మీ సహాయం కోరుతున్నాం.

5. జర్నలిస్టులను ఏకపక్షంగా అరెస్టులు చేయకుండా, ఆరోపణలతో కేసులు బనాయించకుండా చూసేందుకు రక్షణగా చట్టం అవసరమని డిమాండ్ చేస్తున్నాం. జర్నలిస్టులను ఉగ్రవాదులుగా పరిగణించకుండా చూడడం తక్షణ అవసరం.

6. ఐ.టి. నిబంధనలు 2021కు ఇటీవలి సవరణలు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో మాత్రమే కాకుండా అందరికీ వర్తిస్తాయి. దీని ప్రకారం ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు డిపార్ట్‌మెంట్‌లు ఏవైనా వార్తలపై అభ్యంతరం ఉంటే వాటిని తీసివేయమని డిమాండ్ చేసే అధికారాలు ఉంటాయి. ఇది సోషల్ మీడియా కంపెనీలను ఉద్దేశించినవి. చిన్న, స్వతంత్ర డిజిటల్ మీడియాను సెన్సార్ చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని చేసిన ఈ నిబంధనలను వెంటనే ఉపసంహరించాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ చట్టం 2023 టైటిల్ కేటాయింపును, ప్రక్రియను సులభతరం చేయడానికి ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా అనుమతిస్తుంది. కానీ పత్రికను తీసుకురావడం ద్వారా "రాజ్య భద్రతకు వ్యతిరేకంగా ఏదైనా చేసిన వారిని" కూడా నిషేధిస్తుంది.

రాజ్య భద్రత అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించలేదు.

7. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా కోసం ఉమ్మడి మీడియా కౌన్సిల్‌ను త్వరగా ఏర్పాటు చేయాలని మేము కోరుతున్నాం. ఇందులో మీడియా ప్రతినిధులు, మీడియా సంఘాలు స్వతంత్ర ప్రజా జీవితంలోని ప్రముఖులు ఉండేలా చూడాలని కోరుతున్నాం. మొదటి, రెండవ ప్రెస్ కమిషన్ల తరహాలో మొత్తం మీడియా పరిస్థితిని అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. ప్రపంచీకరణ నేపథ్యంలో మీడియాలో వచ్చిన విపరీతమైన మార్పులను, అందులో పనిచేస్తున్న జర్నలిస్టులు మరియు నాన్ జర్నలిస్టుల దయనీయ స్థితిని పరిగణనలోకి తీసుకుని ఈ ఏర్పాటు అవసరమని భావిస్తున్నాం.

8. మేము నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గతంలో ఉన్న కార్మిక అనుకూల చట్టాలను పునరుద్ధరించాలి.

వర్కింగ్ జర్నలిస్టులు, ఇతర వార్తాపత్రిక ఉద్యోగులు కోసం ఉన్న 1955 చట్టం, వేతనాలు, ఇతర సదుపాయాల నిమిత్తం ఉన్న చట్టం 1958ని కొనసాగించాలి. బ్రాడ్‌కాస్ట్, డిజిటల్ మీడియాలను ఆ చట్టాల పరిధిలోకి తీసుకువచ్చే సవరణ చేయాలి.

9. మీడియాలో పనిచేస్తున్న వారి పరికరాలకు సరైన రిస్క్ ఇన్సూరెన్స్ కవర్ అలాగే మంచి పెన్షన్ స్కీమ్ తక్షణ అవసరాలు. ప్రస్తుతం, జర్నలిస్టులు పొందుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ చాలా తక్కువ.

10. ప్రధాన జాతీయ వార్తా సంస్థ యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (యుఎన్ఐ)కి సహాయం చేయడానికి ఒక సంవత్సరం ఉపశమన ప్యాకేజీ అవసరం. దీర్ఘకాలంగా ఆలస్యమైన వేతనాలను క్రమం తప్పకుండా చెల్లించాలి. వారితో పాటు రిట్రెంచ్ చేయబడిన ఉద్యోగులకు గ్రాట్యుటీ,

ఇతర బకాయిలు చెల్లించాలి. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఒకప్పుడు వర్చువల్‌గా స్వావలంబన గల యుఎన్ఐ ఉర్దూ న్యూస్ సంస్థ ఉర్దూ ప్రెస్ 200 సంవత్సరాల వేడుకల వల్ల నామమాత్ర మనుగడలో ఉంది. మరొక ప్రధాన జాతీయ వార్తా సంస్థ, ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పిటిఐ) వివక్ష చూపే ప్రయత్నాలు మానుకోవాలి.

11. 2012 నుండి 2023 జూలై వరకు 741 షట్‌డౌన్‌లతో ఇంటర్‌నెట్ నిషేధాన్ని విధించిన భారతదేశ రికార్డు ప్రపంచంలోనే అత్యంత చెత్తగా ఉంది. షట్‌డౌన్‌ల కారణంగా జర్నలిస్టులు తమ వార్తా నివేదికలు, కథనాలను, ఫోటోలను పంపలేని స్థితిలో పడ్డారు. అల్లర్ల నుంచి పరీక్షల సమయంలో జరిగే మోసాల కారణంగా ఈ షట్‌డౌన్‌లు విధించారు. చట్టాన్ని దుర్వినియోగపరిచే ఈ పద్ధతికి చరమగీతం పాడి తగిన నియమ నిబంధనలు రూపొందించాలని కోరుతున్నాం.

12. దేశద్రోహం, పరువు నష్టం, అక్రమ నిర్బంధం, ఉపా వంటి ఏకపక్ష నిర్బంధ చట్టాలకు సంబంధించిన చట్టాలు పెరుగుతున్నాయి జర్నలిస్టులను అరెస్టు చేసేందుకు, విచారణకు చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారు. ట్వీట్లు, ఫేస్‌బుక్‌ల ట్వీట్ల కారణంగా కూడా జర్నలిస్టులు అరెస్టయ్యారు. ఈ చట్టాలు దుర్వినియోగం కాకుండా నిరోధించేందుకు వాటిని సమీక్షించి రద్దు చేయాలి.

13. వర్క్ అవుట్‌సోర్స్ చేయడానికి మీడియా కంపెనీల్లో పెరుగుతున్న ధోరణిని దృష్టిలో ఉంచుకుని, నిబంధనలను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, స్ట్రింగర్లు, కన్సల్టెంట్లు మీడియా కంపెనీలకు పనిచేస్తున్న పరిస్థితిలో దృష్టిలో పెట్టుకుని తగినంత చెల్లింపులు సకాలంలో ఉండేలా చూసుకోవాలి. అందుకు అవసరమైన చట్టబద్ధ ఏర్పాటు లేదు. వారి సంక్షేమం, సామాజిక భద్రత కోసం తగిన నిబంధనలు రూపొందించాలి.

భవదీయులు

| | | | | |
|---|---|---|---|---|
| **ఎస్.కె. పాండే** | **సుజాతామధోక్** | **ఏ.ఎం.జిగీష్** | **ఎన్.కొండయ్య** | **జి. ఆంజనేయులు** |
| అధ్యక్షులు, ఎన్ఏజె | అధ్యక్షులు, డియుజె | ప్రధానకార్యదర్శి, డియుజె | సెక్రటరీ జనరల్, ఎన్ఏజె | ప్రధానకార్యదర్శి, ఎపిడబ్ల్యుజెఎఫ్ |

# జర్నలిస్టుల సమస్యలపై లోకేష్‌కు వినతి



రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను. వీలైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కోరినట్లు ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. రెండు రోజుల నగర పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్‌ను ఆగస్టు 30వ తేదీ విశాఖపట్నంలోని ఎన్టీఆర్ భవన్‌లో గంట్ల శ్రీనుబాబు కలుసుకున్నారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించి ఇళ్ల స్థలాలతో పాటు ఇతర రాష్ట్రాల మాదిరిగా పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని. కోరడం జరిగిందని శ్రీనుబాబు చెప్పారు. అంతేకాకుండా అక్రిడేషన్,అటాక్స్‌తో పాటు పలు సంక్షేమ,అభివృద్ధి కమిటీల్లో ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని సదుపాయాలు అందజేయాలని కోరినట్లు శ్రీను బాబు చెప్పారు. గతంలో మాదిరిగా ప్రమాద బీమా పాలసీని కూడా వెంటనే పునరుద్ధరించాలని కోరారు.. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి తదుపరి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారని శ్రీను బాబు వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ కు గంట్ల శ్రీను బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ విశాఖ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి. నారాయణ, కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు టి. కృష్ణ మూర్తి నాయుడు, జాయింట్ సెక్రటరీ పి. నగేష్ బాబు, కార్య వర్గ సభ్యులు శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్టులపై దాడులు, ట్రోల్స్ ఆపండి

మహిళా జర్నలిస్టుల మీద నిరాటంకంగా జరుగుతున్న దాడులు, ట్రోల్స్ చూస్తుంటే ఓ పదేళ్ళ తర్వాత తెలంగాణలో మహిళా జర్నలిస్టులు ఉంటారా అని ఆందోళన కలుగుతుంది. ఈ స్థాయిలో ఆందోళన కలగడానికి కారణం ఆన్‌లైన్లో మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న మూక దాడులు. ముఖ్యంగా రాజకీయ వార్తాంశాలను కవర్ చేసే మహిళా జర్నలిస్టుల పైన ఆయా పార్టీల అభిమానులు కార్యకర్తలు టార్గెట్ చేసి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దాడులు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డి పల్లెలో సరిత, విజయా రెడ్డి అనే ఇద్దరు మహిళా జర్నలిస్టులు ఆ ఊరిలో రుణమాఫీ పూర్తి చేశారా లేదా అని గ్రౌండ్ రిపోర్ట్ చేయడానికి వెళ్లినప్పుడు స్థానికంగా ఉన్న కాంగ్రెస్ మద్దతుదారులు లేదా సీఎం రేవంత్ రెడ్డి అభిమానులు వాళ్లను బైకులతో రౌండ్అప్ చేసి కెమెరా, ఫోన్లు లాక్కొని కిందపడేసి భయభ్రాంతులకు గురి చేశారు. ఈ ఘటన పైన వెల్దండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఈ ఇష్యూ బయటకు వచ్చాక విజయ, సరిత తీవ్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి ట్రోల్స్ ఎదుర్కొంటున్నారు. వాళ్లు టిఆర్ఎస్ పార్టీ మీడియా సంస్థల్లో పనిచేసే వాళ్లు అని ట్రోల్స్ చేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ యాజమాన్యం కింద ఉన్న మీడియా సంస్థల్లో పనిచేస్తున్నంత మాత్రాన వాళ్లపైన దాడులు చేయడం కరెక్ట్ కాదు. వాళ్ళు చెప్పే వార్తాంశాలలో లోపాలు ఉంటే వాటిని ప్రశ్నించవచ్చు. ఒక జర్నలిస్టు కక్షపూరితంగా వార్తలను కవర్ చేస్తుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. ఏ వ్యక్తి పైనా భౌతిక దాడులు, టెర్రరైజ్ చేయడం అనేవి అమానుష చర్యలు.

ప్రతి రాజకీయ పార్టీకి ట్రోల్ పార్టీలు, భజన గణాలు వచ్చాక ఈ దాడులు మరింతగా పెరిగిపోయాయి. ఈ సందర్భంగా ఆన్‌లైన్లో మహిళా జర్నలిస్టులు ఎంత వల్నరబుల్‌గా మారారో ఖచ్చితంగా అర్థం చేసుకోవాలి. జర్నలిజంలో ప్రతి వార్త ఎవరినో ఒకర్ని ఇబ్బంది చేస్తుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టనిది జర్నలిజం కాదు. ఒకరిని ప్రశ్నిస్తే హర్ట్ అవుతారు. ఒకరు నిజాన్ని బయట పెడితే హర్ట్ అవుతారు. ఒక విశ్లేషణ చేస్తే ఒక పార్టీ హర్ట్ అవుతుంది. ఒక ప్రజాభిప్రాయాన్ని చాటి చెప్తే ఇంకో పార్టీ హార్ట్ అవుతుంది. అంటే జర్నలిజం ప్రశ్నిస్తుంది, హర్ట్ చేస్తుంది. ఈ ప్రశ్నకు జవాబు తప్పును సరిదిద్దుకోవడం లేదా సమాధానం చెప్పడం. అంతేగాని ఆ సమాచారాన్ని క్యారీ చేసే జర్నలిస్టుల మీద దాడి చేయడం కరెక్టేనా?

హేమ అనే జర్నలిస్టు తన ఎక్స్ హేండిల్‌లో లేటెస్ట్ న్యూస్ అప్డేట్స్ పొలిటికల్ అప్డేట్స్ పోస్ట్ చేస్తూ ఉంటారు. ఆమె విమర్శలు, విశ్లేషణలు చేయట్లేదు. కేవలం న్యూస్ అప్డేట్స్ పోస్ట్ చేస్తారు. ఆమెను టిఆర్ఎస్ పార్టీ అనుకూల మీడియా తీవ్రస్థాయిలో ట్రోల్ చేస్తూ ఉంటుంది.

నవీన అనే జర్నలిస్టు సచివాలయం అసెంబ్లీ పొలిటికల్ న్యూస్ కవర్ చేస్తారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె ఎక్కువగా టిఆర్ఎస్ పార్టీ అప్డేట్స్ పోస్ట్ చేసేది. అప్పుడు ఆమెను కాంగ్రెస్ పార్టీ అనుకూల సోషల్ మీడియా బిఆర్ఎస్ పెయిడ్ జర్నలిస్ట్ అని తీవ్రంగా ట్రోల్ చేసేది. ఇప్పుడు కూడా ఆమె గతంలో లాగే సచివాలయం అసెంబ్లీ పొలిటికల్ న్యూస్ పోస్ట్ చేస్తున్నారు. సహజంగా ఆమె పోస్టులు కాంగ్రెస్ ప్రభుత్వ అప్డేట్స్ కాంగ్రెస్ లీడర్స్ అప్డేట్స్ అసెంబ్లీ అప్డేట్స్ ఉంటాయి కదా ఇప్పుడు ఆమెను ట్రోల్ చేసేవాళ్లు మారారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్‌డేట్స్ ఇస్తున్నావేంటి అని బిఆర్ఎస్ అభిమాన సోషల్ మీడియా టోల్స్ చేస్తోంది.

ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసి చందు తెలంగాణ ఏపీలతో పాటు జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను విశ్లేషిస్తూ వీడియోలు చేస్తూ ఉంటారు. దీంతో ఆమె యూట్యూబ్, ఫేస్‌బుక్‌లో నిత్యం రాజకీయ పార్టీల ట్రోల్ ముఠాల వేధింపుల్ని ఫేస్ చేస్తున్నారు. విచిత్రం ఏంటంటే తులసి చందును అన్ని ప్రధాన పార్టీల ట్రోల్ ఆర్మీలు వేధిస్తూ ఉంటాయి. బిజెపి, టీఆర్ఎస్, టిడిపి, వైఎస్ఆర్సిపి, కాంగ్రెస్ ఇలా అన్ని రాజకీయ పార్టీల నుంచి ఫేస్ చేస్తున్నారు. అనేకసార్లు ఈ విషయాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి ఆయా రాజకీయ పార్టీల అధినాయకుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ ట్రోల్స్ మాత్రం ఆగట్లేదు. ఎక్స్, ఫేస్‌బుక్‌లోనే కాదు, ఇలా చాలా యూట్యూబ్ ఛానళ్లు ఆమెను ఒక వర్గానికి వ్యతిరేకం అని మరో వర్గాన్ని ఆమెపై ఉసిగొల్పే ప్రమాదకరమైన వీడియోలు చేసి కూడా వేధిస్తున్నాయి. కొన్ని చానళ్లు ఫేస్‌బుక్ పేజీల పైన ఆమె కేసులు కూడా బుక్ చేసింది. అయినా వాటి మీద చర్య లేదు వేధింపులు ఆగలేదు.

సి వనజ రామ్‌నాథ్ గోయంకా లాంటి ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్టు. అనేక పత్రికలు, ఛానళ్లలో పనిచేశారు. రెండేళ్లుగా యూట్యూబ్ ఛానల్ ద్వారా రాజకీయ విశ్లేషణలు చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై లోతైన విశ్లేషణలు చేసే ఆమె కూడా ఆన్‌లైన్ వేధింపులకు అతిపెద్ద బాధితురాలు. ఆమె పోస్ట్ చేసే వీడియోల మీద కామెంట్లే కాదు, ఆమెను డైరెక్ట్‌గా దూషిస్తూ అనేక వీడియోలు యూట్యూబ్‌లో కనిపిస్తాయి. వాస్తవాలు చెప్తున్నందుకు వేధిస్తూ ఉంటే ఇక మాట్లాడటం మానేయాలా?

జర్నలిస్టు ప్రేమ ప్రస్తుతం యూట్యూబ్ ఛానల్ నడుపుతున్నారు. ఆమె

ఎన్నికల టైంలో కొంతమంది రాజకీయ నాయకుల ఇంటర్వ్యూలు చేసినందుకు సోషల్ మీడియాలో రాజకీయ పార్టీల ట్రోల్ ఆర్మీలు ఆమెను తీవ్రంగా వేధించాయి. సెలబ్రిటీల జాతకాలు చెప్తాను అని సెన్సేషన్స్ క్రియేట్ చేసే వేణుస్వామి జర్నలిస్టు ప్రేమ మీద అసత్య ఆరోపణలు చేశారు. తనను టీవీ5 మూర్తి అడిగిన ఐదు కోట్లలో ప్రేమకు వాటా వెళుతుందని రిలీజ్ చేసిన ఫోన్‌కాల్ సంభాషణలోనే ఆ వ్యవహారంలో ఏ సంబంధం లేని ప్రేమ పేరు తీసుకొచ్చారు. గతంలో అనేక సంస్థల్లో పని చేసే ప్రజాపక్షం లాంటి కార్యక్రమాలను ప్రేమ చేశారు. ఇప్పుడు ఇండిపెండెంట్ జర్నలిస్టుగా కెరియర్ కొనసాగిస్తున్నారు. దశాబ్దాల అనుభవం ఉన్న జర్నలిస్టులు కూడా వేధింపులకు బాధితులు అవుతుంటే ఎవరికి చెప్పాలి?

కాపాడాల్సిన పోలీసులు వేధించారు

ఇందుకు జర్నలిస్టు రాధికపైన పోలీస్ దాడి బెస్ట్ ఎగ్జాంపుల్. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రగతి భవన్ దగ్గర ఏఎన్ఎంల ఆందోళనను కవర్ చేసేందుకు జర్నలిస్టు రాధిక వెళ్లారు. అక్కడ మహిళలకు రక్తాలు కారేలా పోలీసులు లాఠీచార్జ్ చేస్తే ఆ సంఘటన పైన లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న రాధికను అడ్డుకోవడానికి అప్పుడు ప్రగతి భవన్ విధుల్లో ఉన్న నాటి ఏసిపి వెంకటేశ్వర్లు తీవ్రంగా ప్రయత్నించారు. బూతులు తిడుతూ ఆమె ఛాతీ పైన చేయి వేసి కిందకు నెట్టేశారు. ఈ దృశ్యాలు కవర్ చేస్తున్న కెమెరా పర్సన్ మీద కూడా దాడి చేశారు. పోలీసుల ధోరణి బయటపడుతుందని ఇంతటి అరాచకం సృష్టించిన ఏసిపి పైన రాధిక పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసు ఫైల్ చేశారు. కానీ ఎలాంటి ప్రయోజనం లేదు. మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వేధింపుల పైన ఎన్ని కంప్లయింట్స్ వచ్చినా పోలీసులు స్పందించట్లేదు. ఇది విధులు నిర్వహించే మహిళా జర్నలిస్టుల్ని తీవ్రమైన మానసిక వేదనకు గురి చేయడమే కాదు బాధితులని మరింత బాధితులుగా మారుస్తుంది, వేధింపులు మాత్రం ఆగవు.

జర్నలిస్టు రేవతి పైన పోలీసుల వేధింపుల అంశం ఈమధ్య అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది. ఎల్బీనగర్లో ఓ మహిళ తన ఇంట్లో కరెంటు సమస్య పైన ట్వీట్ చేస్తే పోలీసులు ఆమె ఇంటికి వెళ్లారు. ఇదేం అన్యాయం అని రేవతి ట్వీట్ చేశారు. అలా ట్వీట్ చేసినందుకు పోలీసులు రేవతి పైన ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. ఇక్కడ రేవతి చేసిన నేరం ఏమీ లేదు. వృత్తిలో భాగంగా ఓ మహిళ సమస్యను సోషల్ మీడియాలో పెట్టారు. ఆ మాత్రానికి ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దారుణమైన విషయం. జర్నలిస్టులని వేధింపులు, ట్రోల్స్ నుంచి కాపాడాల్సిన పోలీసులే పేధింపులకు గురి చేస్తే, టార్గెట్ చేస్తే ఇక ఎవరికి కంప్లెయింట్ చేయాలి?

ఈమధ్య బల్కంపేట ఎల్లమ్మ బోనాల సందర్భంగా టీవీ జర్నలిస్టు తేజస్విని కవరేజ్ కోసం వెళ్లారు. ఆమెతో ఎస్ఐ అవమానకరంగా ప్రవర్తించారు. జర్నలిస్టులంతా ఎంతగా అభ్యర్థించినా లోపలికి పంపని ఎస్ఐ వీఐపిలను, వాళ్ళ అనుచరులను మాత్రం అనుమతిస్తుంటే ఐదు నెలల గర్భిణీగా ఉన్న రిపోర్టర్ తేజస్విని తనకు నిలబడే ఓపిక లేనందున లోపలికి పంపాలని అభ్యర్థించారు. నేను ప్రెగ్నెంట్ అండి అని ఆమె చెప్పినప్పుడు "ప్రెగ్నెంటా ప్రూఫ్ ఏంటి?" అని ఎస్ఐ అడగడంతో ఆమె షాక్ తిన్నారు. ఆ టైంలో ఆలయంలోనే ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి దృష్టికి ఇదంతా వెళ్లడంతో మంత్రి పొన్నం క్షమాపణలు చెప్పారు. ఎస్ఐ మీద చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ తర్వాత ఏ చర్య తీసుకోలేదు. తేజస్వినికి జరిగిన అవమానం పైన అక్కడున్న జర్నలిస్టులంతా ఏకమై నిరసన తెలిపారు కాబట్టి ఆ మాత్రం రియాక్షన్ వచ్చింది. కానీ ప్రతిసారి పరిస్థితులు అలా ఉండవు. అలాంటప్పుడు ఏం చేయాలి?

మరో ఉదాహరణ సినిమా బీట్ చూసే జర్నలిస్టు లక్ష్మి కూడా ఆన్‌లైన్‌లో తీవ్రమైన ట్రోల్స్ ఫేస్ చేస్తున్నారు. తను వెళ్లే ప్రెస్‌మీట్‌లో ప్రశ్నలు అడగడం, తన అభిప్రాయాలు చెప్పడం ఆమె వృత్తిలో భాగం. తన పని తాను చేస్తున్నందుకు ట్రోల్స్ ఫేస్ చేస్తున్నారు. లక్ష్మి అలాంటప్పుడు ఎవరికి కంప్లెయింట్ చేయాలి? కంప్లెయింట్ చేసినా పోలీసులు స్పందించకపోతే ఏం చేయాలి? మహిళా జర్నలిస్టులని అసభ్య పదజాలంతో దూషిస్తుంటే ఈ వృత్తిలోకి రాగలరా?

ఇక్కడ కొన్ని ఉదాహరణలే ఇవ్వడం జరిగింది. నిత్యపోరాటం చేస్తున్న మహిళా జర్నలిస్టులు ఇంకా చాలామంది ఉన్నారు. ఆన్‌లైన్ ట్రోల్స్, ఆఫ్‌లైన్ దాడులు అనేవి మహిళా జర్నలిస్టులకు చాలా పెద్ద సమస్యగా మారాయి. అందుకే మరో పదేళ్లలో మహిళా జర్నలిస్టులు ఈ వృత్తిలో ఉంటారా అనే ఆందోళన కలుగుతుంది. మహిళలు జర్నలిజంలో ఉండడం, ఉండకపోవడం అనేది వాళ్ళ ఛాయిస్. కానీ జర్నలిజంలో ఉంటే వేధింపులు ఎదుర్కోవాలి అని ఈ వృత్తిలోకి రాకపోతే, వచ్చినా కెరియర్ కొనసాగించలేక వెళ్లిపోతే అది సామాజిక సమస్య. ఈ సమస్యకు పరిష్కారం కావాలి.

కంప్లైంట్ చేయగానే స్పందించే ఒక ప్రత్యేక వ్యవస్థ కచ్చితంగా ఉండాలి. ఇవన్నీ చూసి చూడనట్లు వదిలేస్తే త్వరలో ఇవే తీవ్రమైన భౌతిక దాడులు, హత్యాచార అఘాయిత్యాల స్థాయికి వెళ్తాయి. ఆ పరిస్థితి రాకముందే ప్రభుత్వం మహిళా జర్నలిస్టుల సమస్యల పైన వేగంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇది తెలంగాణలో పని చేస్తున్న మహిళా జర్నలిస్టులుగా మా విజ్ఞప్తి.

**ప్రభుత్వానికి మా డిమాండ్లు**

**1. మహిళా జర్నలిస్టుల సమస్యలపై స్పందించే క్విక్ సపోర్ట్ సిస్టంను**

క్రియేట్ చేయండి.

2. మహిళా జర్నలిస్టులని రాజకీయ పార్టీలు మద్దతు దారులు నడిపే పేజీల నుంచి ఫేక్ అకౌంట్స్ నుంచి వచ్చే ట్రోల్స్‌కి ఆ రాజకీయ పార్టీలనే బాధ్యుల్ని చేయాలి. ఈ మేరకు పోలీస్ స్టేషన్ డిపార్ట్‌మెంట్ అన్ని రాజకీయ పార్టీలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేయాలి.

సంతకం చేసిన మహిళా జర్నలిస్టులు

**1.రాధిక ఎన్టీవీ 2. సి వనజ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ 3. తులసి చందు ఇండిపెండెంట్ జర్నలిస్ట్ 4. హేమ ఏబీఎన్ 5. లక్ష్మి వి6 6. హరిత పులి వి6 7. ఈశ్వరి వనిత టీవీ 8. సరిత తెలుగు స్క్రయిబ్ 9. విజయ రెడ్డి మిర్రర్ టీవీ 10. రాజేశ్వరి కళ్యాణం ఇండిపెండెంట్ జర్నలిస్టు 11.ఎస్ రామసరస్వతి సాక్షి తెలుగు న్యూస్‌డైలీ 12.మంజులత కళానిధి 13.పద్మ వంగపల్లి ఇండిపెండెంట్ జర్నలిస్టు 14.అంజుమా అహ్మద్ 15.వై కృష్ణజ్యోతి 16.ప్రణీత టీవీ9 17.భవాని దేవినేని 18.శిల్ప ఆర్ టివి 19.లహరి ఐ న్యూస్ 20.హారిక రెడ్ టీవీ 21.ప్రత్యూష ఎం ఐ సి టీవీ 22.రాజేశ్వరి జనంసాక్షి 23.ప్రతిభా దేవి ఇండిపెండెంట్ జర్నలిస్టు 24.తరుణ ఎన్టీవీ 25.గాయత్రి పండగనేని 26.రూపవాణి కోనేరు ఏఐఎం టివి తెలుగు 27.బి సుమబాల 28.పసుపులేటి ప్రియాంక 29.ఉమాదేవి 30.శ్రావణి క్యూబ్ టీవీ నెట్వర్క్ 31.మంజరి కె 32. స్వరూప పొట్లపల్లి ఆంధ్రప్రభ 33.ప్రేమమాలిని ఇండిపెండెంట్ జర్నలిస్టు 34.చైతన్య జి, మిర్రర్ టీవీ 35.స్వేచ్ఛ టీ న్యూస్ 36.రచన ముదుంబై ఇండిపెండెంట్ జర్నలిస్ట్ 37.అరుణ కూరపాటి ఎంఐసి టీవీ 38.జ్యోతి 39.కల్పన సాక్షి టీవీ 40.కాంతి హెచ్ఎంటీవీ 41.సువర్ణ సంకిసర్ల జనం సాక్షి 42.ఎ.ఎల్ శారద పాపులేషన్ ఫస్ట్ 43.డి పద్మశ్రీ 44.శాంతి ఇషాన్ 45.పి. రేవతి ఇండిపెండెంట్ జర్నలిస్టు 46.డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి టీవీ9 47.ఎం హరిత గౌడ్ న్యూస్ లైన్ తెలుగు 48.అజిత మహా టీవీ**



## అనకాపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అనకాపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక సెప్టెంబరు 4వ తేదీ అనకాపల్లి సీపిఐ కార్యాలయంలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ ఎన్నికలలో కమిటీ మొత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా తిమ్మపాత్రుని రమేష్, అధ్యక్షునిగా సి హెచ్ శశికుమార్, కార్యదర్శి గా పి.నాగ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ గా కె.సతీష్, జాయింట్ సెక్రటరీగా పి.సురేష్, కోశాధికారిగా ఎం.గంగాధర్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బొడ్డేడ అప్పారావు, పి బోగలింగం, వై సురేష్ కుమార్, వాసిరెడ్డి డేవిడ్ రాజు, బి ఫణింద్ర, ఎన్ హనుమంతరావు, ఆర్ శ్రీనివాసరావు, ఏ.సంజీవ్‌లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పనిచేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఈశ్వరరావు తెలియజేశారు. అలాగే ప్రెస్ క్లబ్ బలోపేతానికి కృషిచేయడంతో పాటు, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి నూతన కమిటీ చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు కొండలరావు, రామకృష్ణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు భాష, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# వరదబాధితులకు నిత్యావసరాల పంపిణీ



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెనాలి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు కనపర్తి రత్నాకర్ సూచన మేరకు ఫెడరేషన్ తెనాలి అధ్యక్షులు పుట్ట పున్నయ్య పర్యవేక్షణలో కొల్లిపర మండలంలోని వరద ముంపుకు గురైన పాత బొమ్మువారి పాలెంలో సెప్టెంబరు 6వతేదీ నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బాధితులకు తమ వంతుగా ఫెడరేషన్‌లోని జర్నలిస్టులు బాధితులకు వాటర్ ప్యాకెట్లు, కూరగాయలు, ఆకుకూరలు పంపిణీ చేసారు. గ్రామంలోని రెండు వందల కుటుంబాలకు సాయం అందించారు. కృష్ణానదీ తీరంలోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. అనేక గ్రామాలు జలమయమయ్యాయి. విజయవాడ నగరంలోని పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. బుడమేరు పొంగడంతో సంభవించిన ఉపద్రవం ఫలితంగా అనేక కాలనీలు నడుము లోతు నీళ్లలో మునిగిపోయాయి. గుంటూరు జిల్లా కమిటీ వరదబాధితులను ఆదుకునేందుకు చేతనయిన రీతిలో సహాయ కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా పాతబొమ్మువారి పాలెంలో నిత్యావసరాలు, కాయగూరలు పంపిణీ చేశారు. ఫెడరేషన్ కార్యదర్శి ఎస్. ఎస్. జహీర్, ఎం. శ్రీకాంత్, శేఖర్ ఎస్.ఎస్.వి, గుమ్మడి ప్రకాశరావు, కరేటీ సాంబశివరావు, చింతా మణికుమార్, చిక్కాల రజినీ, కంభం విజయ దుర్గ, రానావత్ దుర్గా ప్రసాద్, నాగ సూర్య నారాయణ పాల్గొన్నారు. జర్నలిస్టులు అచ్యుత సాంబశివరావు, డి. కోటేశ్వరరావు, నరేష్ జైన్ , షణ్ముఖేశ్వరరావు కార్యక్రమానికి సహకరించారు.







# 185వ ఫోటోగ్రఫీ దినోత్సవం

- టి.వి.రమణ

ఫోటో అంటే ఒక జ్ఞాపకం. ఒక చరిత్ర. ఒకప్పటి నిన్ను నీ ముందు ఉంచేసాధనం. నీ ముందు నిలిచిన ఛాయాచిత్రం గత చరిత్రను గుర్తుకు తెస్తుంది. చరిత్ర మరిచిన చిత్రంతో నిరంతరం చరిత్ర గుర్తు చేస్తూనే ఉంటుంది.



కుంచనపల్లిలో వింత సంఘటన తన ఇంటి పక్కన ఉన్న చెత్తాచెదారంలోకి పురుగు పుట్రా వస్తున్నాయి అని పక్కన ఉన్న తాటి చెట్టుకు నిప్పు పెట్టి తన ఇంటిని కాల్చుకున్న అమాయకుడు



గుంటూరు ఘర్షణల సందర్భంగా జరిగిన లాఠీచార్జి ఈ చిత్రానికి ప్రపంచ స్థాయిలో అనేక అవార్డులు అందుకోవడం జరిగింది ఫోటోగ్రాఫిక్ సొసైటీ నుంచి గోల్డ్ మెడల్ లభించింది

గిరిజన సంక్షేమ
శాఖ నిర్వహించిన
కార్యక్రమంలో
విద్యార్థుల నృత్యం





గుంటూరులో జరిగిన లాఠీచార్జి దృశ్యం విజయవాడ లెనిన్
సెంటర్లో విద్యార్థి సంఘాలు నిర్వహించిన నిరసనలతో
భాగంగా విద్యార్థిని అరెస్టు చేస్తున్న పోలీసులు




విద్యార్థి సంఘాల
నిర్వహించిన చలో అసెంబ్లీ
కార్యక్రమంలో భాగంగా
విద్యార్థులను అరెస్టు
చేస్తున్నప్పుడు ఒక విద్యార్థి
బస్సు నుండి కిందికి
దిగుతున్న దృశ్యం



# జర్నలిస్టులకు ఎంహెచ్, బొమ్మారెడ్డి అవార్డులు

వల్లభనేని సురేష్

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మోటూరి హనుమంతరావు, వి.ఆర్.బొమ్మారెడ్డి అవార్డులను విజయవాడలో ఆగస్టు 20న జరిగిన కార్యక్రమంలో జర్నలిస్టులకు అవార్డులను ప్రదానం చేశారు. మోటూరు హనుమంతరావు 23వ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును ఆంధ్రజ్యోతి జర్నలిస్టు కె.వెంకటేష్, వి.ఆర్.బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డును విశాఖపట్నం ప్రజాశక్తి బ్యూరో ఇన్‌చార్జ్ మధుసూదనరావు, హిందూపురం ప్రజాశక్తి విలేకరి ఎస్.షబ్బీర్‌కు ప్రదానం చేశారు. ఆంధ్రజ్యోతిలో నవ్య పేజీలో పలు మానవీయ కథనాలు రాసిన వెంకటేష్‌కు ఎం.హెచ్ అవార్డు లభించింది. ప్రజాశక్తి దినపత్రికలో అత్యధిక ఉత్తమ కథనాలు రాసినందుకు ప్రతియేటా ఇచ్చే బొమ్మారెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డులను మధుసూదనరావు, షబ్బీర్‌లు అందుకున్నారు.

ప్రజాశక్తి ప్రజల పత్రిక కాబట్టే దశాబ్దాలు గడిచినా ప్రజాశక్తివంతంగా కొనసాగుతోందని పూర్వ సంపాదకులు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ఎంహెచ్ అవార్డు కమిటీ చైర్మన్ తెలకపల్లి రవి అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ ఎంబివికెలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత వక్తలను ప్రజాశక్తి జనరల్ మేనేజర్ కె.హరికిషోర్ వేదికపైకి ఆహ్వానించారు. మోటూరు హనుమంతరావు, బొమ్మారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను తెలకపల్లి రవి, కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆవిష్కరించారు. అనంతరం ఎడిటర్ బి.తులసీదాస్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛ సత్యపు స్వర్ణకాంతులు ప్రసరింపజేస్తుందని ప్రజాశక్తిని ఉద్దేశించి మహాకవి శ్రీశ్రీ అన్న మాటలను ఆయన ఉటంకించారు. ప్రజాశక్తి ప్రజ్వరిల్లుతోందన్న విశ్వాసం కలుగుతోందని, దీనికి ఎంహెచ్ మూలపురుషుడని, బొమ్మారెడ్డి శక్తిమంతుడని ప్రజా ఉద్యమాలతో పెనవేసుకున్న బంధం వారిదని తెలిపారు. రాజకీయాలు, ప్రసారాల్లో భ్రమలు ఎక్కువగా ఉన్నాయని, భ్రమావరణంలో బతికేలా చేయాలని కొన్నిశక్తులు ప్రయత్నాలు చేస్తుంటాయని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో సవాళ్లున్న కాలంలో ప్రజాశక్తి ప్రజల పక్షాన నినదిస్తుందని చెప్పాల్సిన సమయం ఇదేనని తెలిపారు.

పత్రికారంగంలో ప్రజాశక్తిది ప్రత్యేక స్థానం

నేటి సమాజంలో అనేక పత్రికలు అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రజాశక్తి దిన పత్రికది ప్రత్యేక స్థానమని కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించేది ప్రజాశక్తి ఒక్కటేని అన్నారు. పెట్టుబడిదారుల నియంత్రణలో పత్రికలతోపాటు సోషల్ మీడియా ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్న నేపథ్యంలో ప్రజాశక్తి





వంటి పత్రికలు ప్రజలగొంతుగా పనిచేయాలని అన్నారు. ఇటీవల పత్రిక, మీడియా రంగంలోనూ పెట్టుబడిదారులు చొరబడటంతో పత్రికల వర్గప్రయోజనాలు, పొందిక వేర్వేరుగా ఉన్నాయని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు తమ హయాంలోనే జరిగిందని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు దానికోసం సర్వం కోల్పోయిన నిర్వాసితుల గురించి ప్రజాశక్తి మినహా ఇతర పత్రికలు పట్టించుకోలేదని అన్నారు.

### ప్రజా ఉద్యమాలను ప్రజ్వలింప చేయాలి

ప్రజా ఉద్యమాలను మరింత ప్రజ్వలింప చేయడానికి ప్రజాశక్తి కృషి చేయడమే మోటూరు హనుమంతరావు, బొమ్మారెడ్డిలకు నిజమైన నివాళని సభకు అధ్యక్షత వహించిన ప్రజాశక్తి సంపాదకులు బి.తులసీదాస్ అన్నారు. ప్రజాశక్తికి అడుగడుగుగా సిపిఎం అండగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రజాశక్తి వృద్ధికి ఆనాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య అండదండలు అందించారని, తెలుగునాట తొలిసారిగా ప్రింటింగ్ ప్రెస్‌కు అవసరమైన ఆఫ్‌సెట్ ముద్రణా యంత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుందరయ్య ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. పత్రిక ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్, బిటి రణదీవె తోడ్పాటు అందించారన్నారు.

### ఆయన రచనల్లో మానవీయత : డాక్టర్ సుధాకర్

ఎంహెచ్ రచనల్లో ఆలోచనల్లోనూ మానవీయత ఉట్టిపడేదని, ప్రజా సమస్యలకు అద్దం పట్టేవారని ప్రజావైద్యశాల వైద్యులు, ఎంహెచ్ అల్లుడు డాక్టర్ ఎస్.సుధాకర్ అన్నారు. ప్రతి ఒక్కరిలోనూ నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించేవారని అన్నారు. ఈ సందర్భంగా వ్యక్తిగతంగా ఆయన ఔన్నత్యాన్ని, నిరాడంబరతను ప్రస్తావించారు.

### ప్రజాశక్తికి ఓ శక్తిలా బొమ్మారెడ్డి పనిచేశారు : డాక్టర్ అరుణ

డాక్టర్ అరుణ మాట్లాడుతూ విఆర్ బొమ్మారెడ్డి తుది శ్వాస వరకూ ప్రజాశక్తి కోసం ఓ శక్తిలా పనిచేశారని ఆయన కోడలు, ప్రముఖ వైద్యులు డాక్టర్ అరుణ గుర్తు చేశారు. చనిపోయే రెండ్రోజుల ముందు తనతో జరిగిన సంభాషణను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్నప్పటికీ విశ్రాంతి తీసుకునేవారు కాదని, తన వ్యాసాల ద్వారా ప్రజా ఉద్యమానికి దోహదపడ్డారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా జర్నలిజంలో అడుగులు పడాలని ఆకాంక్షించారు.

### ప్రజాశక్తిలోనే పునాదులు : నల్లి ధర్మారావు

యువజన ఉద్యమ నాయకునిగా తన ప్రస్తానం మొదలైందని, తన తొలి రచన (పాట) ప్రజాశక్తిలోనే ప్రచురితమైందని ప్రముఖ కవి, జర్నలిస్టు, ఎంహెచ్ అవార్డు ఎంపి కమిటీ సభ్యులు నల్లి ధర్మారావు అన్నారు. నేటికీ ప్రజాశక్తి అధ్యయనం తన రోజువారీ దినచర్యలో భాగమైందని పేర్కొన్నారు. తద్వారానే సామాజికంగానూ, సైద్ధాంతికంగానూ తనకు దశ దిశ అవగాహన సాధ్యమైందని పేర్కొన్నారు. కవిగా, రచయితగా, ప్రజా సాహిత్యం అందించేందుకు ప్రజాశక్తి అధ్యయనంతోనే పునాదులు పడ్డాయని తెలిపారు.

---



Hitler on 13.8.1932 refused President von Hindenburg's proposal to become Vice Chancellor of Germany.

Presidential elections were held in Germany on 13.4.1932, with a runoff on 10.4.1932. Independent incumbent Paul von Hindenburg won a second term in the runoff against Nazi Hitler. Communist Party leader Ernst Thalmann received more than 10% of the votes in the runoff. This was the final election to the post of President, the head of the state. Nazi Party rose very rapidly. Hitler was sole controller of its policy, German nationalism, anti-Semitism, anticommunism. In 1925 Hindenburg was elected as the right wing candidate. The threat of Hitler caused the left and center to support him in 1932. In federal elections Nazi was the largest Party. Hindenburg appointed Hitler as Chancellor in January 1933.




# ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిన్న పత్రికల సంఘ ఏర్పాటు

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా నిలిచే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు అనుబంధంగా విశాఖలో స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ ఏర్పడింది. విశాఖలో ఆగస్టు 29న ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు పి. నారాయణ్‌ల సమక్షంలో చిన్న పత్రికల సంఘ కమిటీ ఏర్పాటైంది. అధ్యక్షునిగా వీ ఎస్ జగన్మోహన్, కార్యదర్శిగా కే శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డీ చక్రపాణి, కే వీ శర్మ,సదాశివరావు, వెంకట రెడ్డి, కే ఏ దొర, కోశాధికారిగా వీ గణేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగా కే ప్రభాకరరావు, బి ప్రసాద్, వై రాజశేఖర్, జే జగన్నాథం, ఎం ప్రమీలారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్ అరుణ్ భాస్కర్, వెంకట్, రాములు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా విశాఖ టుడే మహేష్, చింతా ప్రభాకర్, శివరాం, డీ ఎన్ఎస్ సాయి రామ్‌లు వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి నారాయణ్, జి శ్రీనివాసరావులు మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామన్నారు. చిన్న,మధ్య తరగతి పేపర్ల మనుగడకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. త్వరలో సమాచార శాఖా మంత్రిని కలిసి జర్నలిస్టుల సమస్యలను వివరించనున్నట్లు తెలిపారు. తొలుత చిన్న పత్రికలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పలువురు ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రభుత్వం చిన్న పత్రికలను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి ఎస్ ప్రసాద్,ఉపాధ్యక్షులు కె మురళీకృష్ణ,బీ శివ ప్రసాద్, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కింతాడ మదన్,సంయుక్త కార్యదర్శి ఏ సురేష్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్ దేవా త్రినాధ్,పలువురు సీనియర్ జర్నలిస్టులు,ఎడిటర్లు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.





# ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో చెక్కుల పంపిణి

ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం కలిగిన జగ్గంపేట నియోజకవర్గం చెందిన ముగ్గురు బాధితులకు సెప్టెంబరు 7వ తేదీ చెక్కులు పంపిణీ చేశారు. జగ్గంపేట ప్రెస్ క్లబ్‌లో ఏపీడబ్ల్యూజేఎఫ్ సమావేశం నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జగ్గంపేట నియోజకవర్గం అధ్యక్షులు అడబాల వీరభద్రరావు (ఏవిఆర్), కార్యదర్శి తణుకు రామచంద్రరావు (పండు) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మున్ని, జిల్లా కోశాధికారి పి.రామకృష్ణ చేతుల మీదుగా అనారోగ్యంతో మృతి చెందిన పోతిరెడ్డి వీరబాబు కుటుంబానికి 10వేల రూపాయలు, వివిధ ప్రమాదాల్లో గాయపడిన కొత్తపల్లి రాంబాబు, చింతపల్లి శివకు 5వేల రూపాయలు చొప్పున చెక్కులు అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ఉండేది, ఆదుకునేది ఒక్క ఏపీడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని పేర్కొన్నారు. పాత్రికేయ వృత్తిలో ఉన్న వారందరూ అనేక సమయాల్లో వృత్తిపరంగా ఇబ్బందులు పడిన వారికి అండగా ఏపిడబ్ల్యూజేఎఫ్ నిలబడటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త సతీష్, వట్టూరి వీరబాబు, మా టీవీ కృష్ణ, వడ్డి సుధాకర్, అడబాల సుబ్రహ్మణ్యం తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.







In ancient Rome, the Vestal Virgins, priestesses of Vesta, the virgin goddess of Roman religion lived in this complex.

Vestal Virgins or Vestals were female virginal guardians of the sacred flame of Rome. They were chosen before puberty, freed from legal ties to their birth family. They were supervised by a senior vestal chosen and governed by Rome's leading male priest, the Imperial emperor. Vestas vowed to serve and to maintain their chastity for 30 years. Those, who allow the sacred fire put out, were punished with whipping. Vestals who lost their chastity and guilty of sexual attitudes were sentenced to living burial, a bloodless death. Their sexual partners, if known, were publicly beaten to death. Most Vestals retired with pension. Then they were free to marry. In 382 AD, Christian emperor Gratian stopped this custom.

---

**Mussolini was dismissed as Italian Premier and arrested by King Victor Emmanuel III on 25.7.1943.**

Italians viewed that Italy was losing in World War II. On 25.7.1943, the Grand Council of Fascism voted Mussolini out of power and to return Victor Emmanuel's full constitutional powers. Emmanuel met Benito Mussolini, dismissed him from premiership, got him arrested as he existed the royal residence and sent to the island of La Maddalena. Mussolini and his cabinet resigned ending the dictatorship of more than 17 years. Badoglio was made the new premier.



The Daily Sketch

MUSSOLINI DISMISSED

HAMBURG BOMBED AGAIN WHILE IT STILL BLAZES

---



Starved peasants on a street in the Holodomor, Ukrainian Famine in Kharkiv, 1933, the then Ukraine's capital.

Holodomor, meant death by hunger, was part of the wider Soviet Famine of 1930 - 1933, which affected the major grain producing areas of the Soviet Union. Millions of Ukrainians were killed in this famine. In the rapid industrialization and collectivisation of agriculture in Soviet Union, grains from the producing areas were sent to the non producing areas. Ukraine was one of the largest grain producing states. It was subjected to unreasonably high grain quotas. Grains fell short in Ukraine. This hit it hard by the famine. Scholars called this a man made famine. Some historians said the famine was engineered by Joseph Stalin to stop Ukrainian Independence Movement. Still it remains in dispute.




**India bore 150 yrs of East India Co., 100 yrs of its rule, fought 90 yrs against British rule to get freedom.**

M.K.Gandhi left civil rights' movement in Africa, legal practice, joined Indian Freedom Struggle. Adopted nonviolent method. Netaji besides his civil service sacrificed his life. Gopal Krishna Gokhale requested Gandhi to come to India to lead freedom fight. Bhagat Singh, Rajguru and Sukhdev became martyrs at an young age. Rajendra Prasad, Vallabh Patel left their legal practice. Jawaharlal Nehru left practice, devoted his life to the freedom movement. Gandhi, Nehru etc learnt from the people who sacrificed their lives, property etc. The RSS, Hindu Mahasabha, princely states didn't participate in any kind of freedom movement. RSS and HMS helped the British by recruiting army and civil guards to them.

**Revolutionary Maximilien Robespierre and 22 leaders of 'The Terror' were guillotined in Paris on 28.7.1794.**

Maximilien Robespierre was famous in the French Revolution. As member of Estates General and Committee of Public Safety, he was part of the bloodshed. He signed 542 arrest warrants amidst anticlerical hysteria, revolutionary feeling and social disorders. His responsibility for the executions was a subject of debate. He was hated by Political System. Robespierre was incorruptible with his left-wing beliefs. During Thermidorian Reaction, the Parliamentary revolt, Robespierre and his allies were arrested on 27.7.1794 and executed the next day, amidst applause of the audience, by guillotine in the same place where his enemy King Louis XVI was executed.





# జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన అభయ్ దినపత్రిక ఎడిటర్ వై.శ్రీనివాసరావును కాకినాడ గాంధీ నగర్ అరుణ హాస్పిటల్ నందు ఏపీడబ్ల్యూజేఎఫ్ కాకినాడ జిల్లా బృందం ఆగస్టు 25న పరామర్శించింది. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, అరుణ హాస్పిటల్ డాక్టర్ హిమబిందు చేతుల మీదుగా ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఇటీవల కత్తిపూడి రోడ్డు నందు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలై అరుణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వై.శ్రీనివాసరావు మరింత త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. వైయస్ మొదటి నుంచీ ఏపీడబ్ల్యూజేఎఫ్‌కు ఎనలేని కృషి చేశారని, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం కోరుకుంటున్నారని, మరలా యధావిధిగా పూర్తి ఆరోగ్యంతో ఫెడరేషన్ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పురె త్రినాధ్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌కు మాజీమంత్రి పల్లె తోడ్పాటు

సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వం వారికి అమలు చేస్తున్న ఆరోగ్యబీమా పథకం నిమిత్తం చెల్లించాల్సిన జర్నలిస్టుల వాటాధనం ఇచ్చేందుకు మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. పుట్టపర్తిలోని మునిసిపల్ కార్యాలయం ఎదుట ఉన్న ప్రసాద్ నెట్ సెంటర్‌లో తమ దరఖాస్తులను పెట్టుకోవాలని మాజీమంత్రి పిఆర్‌వో సంతోష్‌రెడ్డి తెలియజేశారు. ఇప్పటివరకు ఈ పథకాన్ని వినియోగించుకోనివారు, తక్షణమే ఈ సదుపాయన్ని వినయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పథకం 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు అమల్లో ఉంటుంది.



ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసే ఆరోగ్య బీమా పథకాన్ని జర్నలిస్టులకు కూడా వర్తింవజేయడం వల్ల జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. ఒకవేళ ఎవరైనా జర్నలిస్టులు ఈ పథకం కింద ఇప్పటికే తమ వాటా మొత్తం చెల్లించి ఉంటే వారికి ఆ మొత్తాన్ని పల్లె రఘునాథరెడ్డి చెల్లిస్తారని తెలియజేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పథకాన్ని వర్కింగ్ జర్నలిస్టులందరూ వినియోగించుకోవాలన్నారు.



# పోలీసులు, జర్నలిస్టుల మధ్య సోదర బంధం

పోలీసులు, జర్నలిస్టుల నడుమ సోదర బంధం ఉండాలని నర్సీపట్నం సీఐ హరి అన్నారు. గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 25న జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోలీసులు, జర్నలిస్టుల వృత్తి సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. సమగ్ర సమాచారం, అధికారుల వివరణతో వార్తలు ప్రచురిస్తే ఎవరికీ ఇబ్బందులు ఉండవని అన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు మహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల గట్టిగా పోరాడుతున్న ఏకైక యూనియన్ ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అతి తక్కువ మంది సభ్యులతో ప్రారంభం అయిన ఫెడరేషన్ నేడు జిల్లాలో అతి పెద్ద యూనియన్‌గా అవతరించడం అభినందనీయమని, ఇందుకు జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్, కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు కృషి ఎంతో ఉందని అన్నారు. విశాఖ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫెడరేషన్‌ను బలోపేతం చేయడమే కాకుండా అనేక జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు మాట్లాడుతూ వచ్చే నెల మొదటివారంలో అనకాపల్లిలో జిల్లా మహాసభలు జరుగుతాయని, జిల్లా కార్యవర్గ ఎన్నికలు కూడా జరుగుతుందని, సంఘ బలోపేతానికి కృషి చేద్దామని ఆసక్తి ఉన్నవారు ముందుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు తెలియచేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో.... నర్సీపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాజు, గొలుగొండ ఎస్సై కృష్ణారావు, ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, జీడిగుమ్మల ఎంపీటీసీ అప్పలనాయుడు, సౌజన్యం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కొండలరావు, నర్సీపట్నం జర్నలిస్టులో ఖాదర్ శ్రీధర్, రమణతోపాటు పలు మండలాలకు చెందిన జర్నలిస్టులు హాజరయ్యారు.





# ఐక్యంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం

ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్‌లు సంయుక్తంగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయని ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఆగస్టు 22వ తేదీ ఉదయం ఇక్కడ పౌర గ్రంథాలయంలో ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ యూనిట్ కార్యవర్గానికి నూతన సభ్యత్వ కార్డులను శ్రీనుబాబు చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు చేయాల్సిన సంక్షేమం చేస్తాయని, అయితే వాటిపైనే పూర్తి స్థాయిలో ఆధారపడకుండా స్థానిక అసోసియేషన్‌లు కూడా సభ్యుల సంక్షేమానికి

## ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టులకు సభ్యత్వ కార్డులు

సేవలందించాలని పిలుపునిచ్చారు. అలాగే సాటి జర్నలిస్టు కష్టనష్టాల్లో కూడా పాలు పంచుకోవాలని సూచించారు. అంతకు మించి ఆరోగ్య భీమా, ప్రమాధ బీమాతో పాటు ప్రభుత్వపరంగా సంక్రమించే సంక్షేమ పథకాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో అక్రిడిటేషన్, దాడుల నివారణ కమిటీతో పాటు సంక్షేమ కమిటీల్లోనూ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ, కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఎప్పటిలాగే వినాయకచవితి, విజయదశమి, పర్వదిన వేడుకలను ఈ ఏడాది కూడా తమ ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్రాడ్ కాస్ట్ విశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్‌ల ఆధ్వర్యంలో సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. త్వరలోనే జిల్లా వ్యాప్తంగా నూతన సభ్యత్వం స్వీకరించనున్నట్లు వీరు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మళ్ల దేవ త్రినాథ్, రాజశేఖర్, నాయుడు, అంబటి శేషు, శివ దిలీఫ్, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు






కలకత్తాలో వైద్యవిద్యార్థిపై ఘాతుకాన్ని ఖండిస్తూ

# కర్నూలులో కొవ్వొత్తుల నిరసన

కలకత్తాలో వైద్య విద్యార్థి పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే ఉరితీయలని, మహిళలపై జరుగుతున్న దాడులపై శిక్షలను మరింత కఠినతరం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప అన్నారు. ఆగస్టు 20న కర్నూలు నగరంలోని గాంధీ విగ్రహం ముందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) గీతాంజలి, కలంజాలి నర్సింగ్ కళాశాలల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు.

కలకత్తా ఘటనపై దేశం అంతటా తీవ్రంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. విభిన్న వర్గాలకు చెందిన ప్రజలు తమ వంతు బాధ్యతగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల వేదికలు స్పందించి ఆందోళనను చేస్తున్నాయి.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర మాట్లాడుతూ మానవతా విలువలు లేకపోవడం, సెల్ ఫోన్ టెక్నాలజీ పెరగడం ప్రభుత్వాలు శిక్షలు కఠినతరం చేయకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. చిన్న బాలికల నుండి ముసలివారిపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. అలాంటి వారిపై తక్షణ చర్యలు తీసుకునే కఠిన చట్టాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు.

సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కేంగార మోహన్, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు జరగడం నమాజంలో అభద్రత భావం నెలకొల్పుతుందన్నారు.

డాక్టర్ వినోద్ మాట్లాడుతూ హాస్పిటల్స్‌లో వైద్యులకు సరైన సదుపాయాలు లేకపోవడం, సెక్యూరిటీ లేకపోవడం మహిళ డాక్టర్లకు ఎలాంటి రక్షణ కల్పించకపోవడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని వీటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చట్టాలను చేయడంతో పాటు డాక్టర్లకు సదుపాయాలు కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కళాంజలి కళాశాల ఉపాధ్యాయురాలు చంద్రకళా, ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కో కన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు బసప్ప ,యూసఫ్ ఖాన్, మధు, మౌలాలి, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వద్దే శ్రీనివాసులు,

ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర నాయకులు బ్రహ్మయ్య, రమేష్, వెంకటేష్,దామోదర్, సునీల్ కుమార్, ఎర్రమల, వి.రవిబాబు, సురేష్, వెంకట కృష్ణ, శేఖర్, రామకృష్ణ, గీతాంజలి, కళాంజలి నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిస్ ఒలింపిక్స్‌లో స్పానిష్ క్రీడాకారుని నైతికత




కెన్యా ఆటగాడు రన్నింగ్ రేసులో ముందున్నాడు. గెలుస్తున్నాడు. ముందు గీతను చూసి రేసు చరమ గీత అనుకుని ఆగిపోయాడు. భాష రాదు. కాబట్టి అదే విన్నింగ్ రేఖ అనుకుని ఆగిపోయాడు. కానీ వెనకాలే పరుగెడుతున్న స్పానిష్ రన్నర్ కెన్యా రన్నర్‌ను "ఇంకా పరుగెత్తాలి" అంటూ కెన్యా ఆటగాడిని ముందుకు తోసి ఆ రేస్ కెన్యా ఆటగాడే గెలిచేలా చేశాడు.

తరువాత ఓ జర్నలిస్టు స్పానిష్ ఆటగాడి మధ్య జరిగిన సంభాషణ ఇది.

జర్నలిస్టు : "మీరు అలా ఎందుకు చేశారు"

ఇవాన్ ఫెర్నాండెజ్ : ఏదో ఒకరోజు మనం ఒకళ్ళకి ఒకళ్ళు సహాయం చేసుకుంటూ అందరం గెలిచే సమాజం కోసం అలా చేశాను.

జ: మీరు ఆ కెన్యా రన్నర్‌కు మీకు రావలసిన బంగారు పతకం ధార పోశారు తెలుసా?

ఇవాన్ : నేనేం అతనికి సహాయం చేయలేదు. ఈ రేసు అతను గెలవబోతున్నాడు. కేవలం భాష రాకపోవటం వలన ఆయన ఆగాడు.

జ: కానీ మీరు గెలిచేవారే కదా!

ఇవాన్ : అవును. బంగారు పతకం గెలిచేవాడినే. కానీ ఆ బంగారు పతకానికి అప్పుడు ఏమి విలువ ఉంటుంది.

జర్నలిస్టు ఇవాన్‌ని వదలకుండా ప్రశ్నిస్తునే ఉన్నాడు.

జ : మీరు బంగారు పతకాన్ని గెలిచేవారే కదా ?

ఇవాన్ : ఆ గెలుపుకు విలువేమున్నది ? నా తల్లి నా గురించి ఏమనుకుంటుంది ? మానవీయ విలువలు ఒక తరం నుండి మరో తరానికి పెరుగుతూ అందింపబడాలి. మన పిల్లలకు మనం అదే నేర్పాలి. మన పిల్లలకు మనం సరైన మార్గంలో వెళ్ళడం నేర్పాలి. తప్పు మార్గంలో వెళ్ళి గెలవడం మన పిల్లలకు నేర్పకూడదు. అలా కాకుండా మానవీయ విలువలు పెంచుతూ ఒకరికొకరం సహాయ పడుతూ పురోగమించాలి. ఎందుకంటే నిజాయితీ, నైతిక విలువలే ఎప్పుడూ విజయం సాధిస్తాయి.

ఈ సన్నివేశం మనుషుల్లో ఇంకా ఏదో మూలన ఉన్న నైతికతను మేల్కొలిపే అవకాశం లేకపోలేదు.

Starved peasants on a street in the Holodomor, Ukrainian Famine in Kharkiv, 1933, the then Ukraine's capital.

Holodomor, meant death by hunger, was part of the wider Soviet Famine of 1930 - 1933, which affected the major grain producing areas of the Soviet Union. Millions of Ukrainians were killed in this famine. In the rapid industrialization and collectivisation of agriculture in Soviet Union, grains from the producing areas were sent to the non producing areas. Ukraine was one of the largest grain producing states. It was subjected to unreasonably high grain quotas. Grains fell short in Ukraine. This hit it hard by the famine. Scholars called this a man made famine. Some historians said the famine was engineered by Joseph Stalin to stop Ukrainian Independence Movement. Still it remains in dispute.

# ప్రభుత్వ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు



రాష్ట్రంలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు ఆగస్టు 14న విశాఖపట్నంలోని బాజీ జంక్షన్ ఆర్ ఆర్ గ్రాండ్‌లో నిర్వహించిన ఏపి వర్కింగ్ జర్నలిస్ట్‌ల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల పెందుర్తి యూనిట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం జర్నలిస్టులకు టిడ్కో ఇళ్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అయితే ఆ ప్రక్రియ వేర్వేరు కారణాలుతో ముందుకు సాగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకుండా ఆఖరి నిమిషంలో ప్రతీ జర్నలిస్టుకు మూడుసెంట్లు ఇళ్ల స్థలం కేటాయిస్తామని చెప్పి దరఖాస్తులు స్వీకరించిన తరువాత పట్టించుకోలేదన్నారు. ఏళ్ల తరబడి జర్నలిస్టుల ఇంటి కల నెరవేరకపోవడం విచారకరమన్నారు. అలాగే అక్రిడేషన్లు, అటాక్స్ కమిటీలు పునరుద్దరించడంతో పాటు జర్నలిస్టు ఫెడరేషన్‌కు ప్రభుత్వం నియమించే ఆయా కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ విషయాలను తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు నివేదించనున్నట్లు శ్రీనుబాబు చెప్పారు. ఇప్పటికే ఆయా నేతల అపాయింట్ మెంట్లు తాము కోరడం జరిగిందన్నారు. ఏపివర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి.శ్రీనివాసరావు లు మాట్లాడుతూ విశాఖ పరిధిలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే పెండింగ్ సమస్యలను గుర్తించి తక్షణమే వాటిని పరిష్కరించేందుకు తమ పరిధి మేరకు ప్రయత్నిస్తామన్నారు. అన్ని పండుగల నిర్వహణతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. పెందుర్తి యూనిట్ నూతన కార్య వర్గం ను గంట్ల శ్రీను బాబు తదితరులు సత్కరించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాడ్ కాస్ట్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు, ఫెడరేషన్ జిల్లా నాయకులు ఏ. సాంబ శివరావు, కోనేటి సత్తి బాబు,పుచ్చల భాస్కర్ కోశాధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు

**ఏపీడబ్ల్యుజేఎఫ్ పెందుర్తి యూనిట్ నూతన కార్యవర్గం**

ఏపీడబ్ల్యుజేఎఫ్ పెందుర్తి యూనిట్ నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. అధ్యక్షులుగా కోనాల సంజీవన్(సంజీవ్), కార్యదర్శి చింతల గణపతిరావు, కోశాధికారి సవితిని వెంకట్ సూర్య, ఉపాఅధ్యక్షులు చింతాడ వెంకటరమణ, బొడ్డేటి ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా గంటా ప్రసాద్, బుచ్చిబాబు, సుధాకర్ లీగల్ అడ్వైజర్ న్యాయవాది వాండ్రంగి విశ్వేశ్వరరావు, ఈసీ మెంబర్లుగా చక్రి అన్వేష్, ఈశ్వరరావు, సాయి కృష్ణ శ్రీను, నియమించారు. నూతనంగా నియమితులైన పెందుర్తి యూనిట్ కార్యవర్గ సభ్యులను గంట శ్రీనుబాబు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విటెల్ రాము, అంబటి శేషు పసుపులేటి నర్సింగరావు గండ్రెడ్డి లక్ష్మణరావు, ఎన్ఏడి గోపాలపట్నం వేపగుంట పెందుర్తి సింహాచలం జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



# చికాగోలో గాంధీ, జిన్నా, ముజుబుర్ రహమాన్ కలిస్తే ఇట్లుంటది.....

ఎ.అమరయ్య




మాట వరసకే అనుకుందాం.. మహాత్మా గాంధీ, మహమ్మద్ ఆలీ జిన్నా, ముజుబుర్ రహమాన్.. ఈ ముగ్గురు ఓ చోట కలిస్తే ఎట్లుంటది! మోదీకి మండిపోదూ!?. అసిఫ్ అలీ జర్దారీకి అరికాలిమంట నెత్తికెక్కదూ!! షేక్ హసీనా బేగం ఏంటీ నడమంత్రం అనుకోదూ!!! చిత్రమేంటంటే.. 1984లలో ప్రముఖ దర్శకుడు ఆటన్ బరో సినిమాకి ముందే– దేశం గాని దేశం వచ్చిన మనోళ్లు మహాత్మాగాంధీ పేరును ఓ వీధికి పెట్టారంటే మోదీకి చిర్రెత్తుకు రావొచ్చు గాని అది నిజం. అంతపెద్ద పెద్ద విషయాలు ఇక్కడ చర్చించలేం గాని అసలు విషయమేమంటే.. చికాగోలోని ఓ వీధిలో అఖండ భారత్‌కి చెందిన ఈ ముగ్గురి పేర్లున్న ఓ పెద్ద వీధి ఉంది. దాని పేరు డెవాన్ అవెన్యూ. దాన్నే గాంధీ మార్గ్ అని కూడా పిలుస్తారు. ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ అంటూ మనం అక్కడ కొట్టుకుచస్తున్నాం గాని ఇక్కడందరూ కలిసే ఉంటున్నారు. కలిసే వ్యాపారాలు చేస్తున్నారు. వాళ్ల షాపుల్లో వీళ్లు, వీళ్ల షాపుల్లో వాళ్లు పని చేస్తున్నారు. ఎవరి షాపు ముందు వాళ్లు.. అమెరికా జెండాతో పాటు వాళ్ల దేశపు జెండాలు కట్టుకుంటున్నారు. ఎవరికి నచ్చిన దేవుణ్ణి వాళ్లు కొలుస్తున్నారు. మెచ్చిన ప్రార్థన చేసుకుంటున్నారు. వచ్చిన భాష మాట్లాడుకుంటున్నారు. నచ్చిన తిండి తింటున్నారు. అమెరికాలో మనకు అక్కడక్కడ కనిపించే లిటిల్ ఇటలీ, చైనాటౌన్, వియత్నాం టౌన్ మాదిరే ఈ ప్రాంతాన్ని లిటిల్ ఇండియా అంటున్నారు.

జూన్ 23, 2024 ఉదయం 11.30 గంటలు దాటింది. ఎండ ధాటిగానే ఉంది. మిచిగన్ లేక్ మీది నుంచి తెరలుతెరలుగా వస్తున్న పిల్లతెమ్మెర్ల వల్లనేమో చమట పట్టడం లేదు. మా కారు చికాగో డెవాన్ స్ట్రీట్ మొదట్లోకి చేరింది. ఇండియా నుంచి చికాగో వచ్చే తల్లిదండ్రుల్ని వాళ్ల పిల్లలు కచ్చితంగా ఈ వీధికి తీసుకెళ్లి చూపిస్తుంటారని మా అమ్మాయి దీప్తి, అల్లుడు సందీప్ చెప్పినపుడు నిజమేనా అని ఆముదం తాగిన మొహం పెట్టాగాని నిజమే అనిపించింది. ఈ వీధిలో చాలా చోట్ల తెలుగులోనే సైన్ బోర్డులున్నాయి. ఇడ్లీ, సాంబారు, దోశ, పూరీ, హైదరాబాద్ బిర్యానీ, నాన్, బటర్ నాన్ వంటి వాటి గురించి ఆలోచించాల్సిన పన్లేదు.

చికాగో డెవాన్ అవెన్యూకి మరోపేరు "గాంధీ మార్గ్". ఇండియా, పాకిస్థాన్ సహా ఆసియా దేశాల సంస్కృతి సంగమం. గాంధీ మార్గ్ బోర్డున్న ప్లేస్ నుంచి రోడ్డుకిరువైపులా బోలెడన్ని రెస్టారెంట్లు, చిల్లరకొట్లు లాంటి దుకాణాలు, జాయ్ అలూకాస్ వంటి బంగారు షాపులు, మాన్యవర్ లాంటి సాంప్రదాయ దుస్తులమ్మే బట్టల కొట్లు, వెజ్, నాన్ వెజ్ హోటల్లు కనిపిస్తాయి.

ఇది వెస్ట్ రోజర్స్ పార్క్ పరిసరాల్లో ఉంది. మొత్తానికిదో కల్చరల్ మెల్టింగ్ పాయింట్‌గా ఉంది. ఈ వీధిలోకి ప్రవేశించడంతోనే మనం మన హైదరాబాద్ కోఠీ సెంటర్‌కో విజయవాడ బీసెంట్ రోడ్డుకో వెళ్లిన ఫీలింగ్ వస్తుంది.

రోడ్డుకి రెండు పక్కలా కార్లు పార్క్ చేసి ఉంటాయి. మధ్యలో దారి.. వచ్చిపోయే కార్లకు తెంపుండదు. మనిషి రోడ్డు దాటుతున్నట్టు కనబడితే కారు ఆగాల్సిందే. మన ఇరానీ ఛాయ్ హోటళ్లలో మాదిరి బాతాఖానీ కొట్టే వాళ్లు, రోడ్ల మీదే సిగరెట్లు తాగే వాళ్లు కనబడతారు. మనోళ్లున్నరనే దానికి గుర్తులేమో.. కిళ్లీలు నమిలి ఊసిన మరకలు కూడా అక్కడక్కడ కన్పిస్తాయి. ఇదే రోడ్డులో కొంచెం ముందుకు వెళితే కుస్తీ పట్లు నేర్పే పహిల్వాన్ సెంటర్లూ దర్శనమిస్తాయి.

చికాగోలోని డెవాన్ అవెన్యూ అసలు పేరు చర్చ్ రోడ్. 1880లలో ఎడ్జ్‌వాటర్‌కు చెందిన డెవలపర్ జాన్ లూయిస్ కొక్రాన్ పేరు మార్చారు. మెయిన్ లైన్‌లో ఓ స్టేషన్‌కి డెవాన్ పేరు పెట్టారు. చివరికి అదే

స్థిరపడింది. ఇండియా స్వేచ్ఛా వాయువులు పీల్చిన తర్వాత ఇక్కడకు వచ్చిన తొలితరం భారతీయులు తమ జాతిపిత మహాత్మాగాంధీ పేరు పెట్టుకున్నారు. ఆ తర్వాత పాకిస్తానీయులు తమ నేత మహమ్మద్ అలీ జిన్నా పేరు పెట్టుకున్నారు. 1997లో బంగ్లాదేశ్ వ్యవస్థాపక నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ పేరు పెట్టారు. ముందు మనకు గాంధీ మార్గ్ బోర్డు కనిపిస్తుంది. షెరిడాన్ రోడ్‌లో మొదలై స్ట్రీట్ 15–బ్లాక్ వరకు సాగుతుంది. బాగా సందడి సందడిగా ఉంటుంది.

మధ్యాహ్నం కావడంతో రెస్టారెంట్లు బిజీ అయ్యాయి. ఏ దేశం తిండి తినాలనుకునే వారు ఆ హోటళ్ల వైపు మళ్లుతున్నారు. విండో షాపింగ్ చేసే వాళ్లు ఆ పనిలో ఉన్నారు. మన పాతకాలపు కుట్టు మిషన్లు కన్పిస్తున్నాయి. చీరెలకు ఫాల్స్, జాకెట్లు, షేర్వాణీలు కుడతామనే బోర్డులు కన్పిస్తున్నాయి. ఈ బజార్లో తిరుగుతుంటే మన అమీర్ పేట, విజయవాడ లెనిన్ సెంటర్ గుర్తుకురాక మానవు. ముంతకింద పప్పు మొదలు పానీ పూరీ, చాట్ మీదుగా జర్దా కిల్లీ వరకు అన్నీ ఉన్నాయి. కార్లకు పార్కింగ్ దొరకడమే పెద్ద కష్టం. రోడ్డుకు ఓవైపున మసీదు, గురుద్వారా మరోవైపు వినాయకుడి గుడి, రోడ్డు చివర్లో పురాతన కాలం నాటి చర్చి ఉంది.

ఈ స్ట్రీట్ అందాల్ని బాగా వంటబట్టిచుకోవాలన్నా, ఆయా దేశాల సంస్కృతుల్లో మునిగి తేలాలన్నా కనీసం ఓ రోజన్నా ఇక్కడ ఉండాల్సిందే. ఈ వీధిలోని బిల్డింగులు లేలేత గులాబీ రంగుల్లోనో లేక పసుపు, ఎరుపు రంగుల్లోనో కన్పిస్తాయి.

1970ల నుంచి ఈ ప్రాంతం బాగా డెవలప్ అయిందని, అప్పటి నుంచే ఈ ప్రాంతాన్ని లిటిల్ ఇండియా అంటున్నారని అక్కడో బాటసారి చెప్పారు. ముందే చెప్పినట్టు ఇదో మల్టీ కల్చర్ కారిడార్. డెవాన్ లైన్ ఓ చివర్లో మిచిగన్ లేక్ బీచ్ ఉంటుంది. అక్కడి నుంచి ఎత్తయిన వెస్ట్ రిడ్జ్ హోటల్‌ను చూడవచ్చు.

ముందుగా, మీరు సిక్కు దేవాలయం (డెవాన్ గురుద్వారా సాహిబ్, 2341 వెస్ట్) వద్ద ఆగి, దాని చుట్టూ తిరుగుతున్నప్పుడు అమృతసర్ లోని గోల్డెన్ టెంపుల్ గుర్తుకురాకమానదు. భారత్ అంటేనే భిన్న సంస్కృతుల మేళవింపు. అటువంటి ఇండియా నలుమూలలకు ప్రాతినిధ్యం వహించే సంస్కృతీ, సంప్రదాయాలను కళ్లకు కట్టే వస్త్రాలు, ఆలయాలు, గృహాలంకరణ వస్తువులు, ఇతర కళాఖండాలు, ధ్యానం, ఆధ్యాత్మికకు అద్దం పట్టే బొమ్మలు, పాటలమ్మే దుకాణాలనేకం కనిపిస్తాయి. కొంచెం ఖరీదు ఎక్కువని గాని ఇక్కడ మనకు దొరకని ఇండియన్ ఐటమ్ లేదంటే అతిశయోక్తి కాదు.

డెవాన్ అవెన్యూ అనేది చికాగో మెట్రోపాలిటన్ ప్రాంతంలో ఒక ప్రధాన వీధి. చికాగో షెరిడాన్ రోడ్ వద్ద మొదలవుతుంది. మిచిగాన్ సరస్సు సరిహద్దులో ఉంది. ఇది ఓ'హేర్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని హిగ్గిన్స్ రోడ్‌తో విలీనం అయ్యే వరకు వెళుతుంది. ఇంకోవైపు వెళితే చుక్కల్ని తాకే భవంతులున్న డౌన్ టౌన్‌కి వెళ్లవచ్చు. మధ్యలో అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ పేరున్న పార్కును చూడవచ్చు. ఎంతో అద్భుతంగా ఉంటుంది. టికెట్ ఉండదు గాని పార్కింగ్ మాత్రం ఖరీదే. సెలవు రోజుల్లో సాయంత్రం 7 గంటల వరకు ఉంటుంది. పిల్లలకి అదో స్వర్గధామమనే చెప్పాలి.

డెవాన్ అవెన్యూ ఆసియా దేశాల వాసులకు స్థిర నివాసం. ఇక్కడ ఇండియన్ అమెరికన్లు, పాకిస్తానీ అమెరికన్లు, బంగ్లాదేశ్ అమెరికన్లు, పష్టున్ అమెరికన్లు, యూదు అమెరికన్లు, అస్సిరియన్ అమెరికన్లు, రష్యన్ అమెరికన్లు ఎక్కువట. గోల్డా మెయిర్, మహాత్మా గాంధీ, ముహమ్మద్ అలీ జిన్నా, షేక్ ముజిబుర్ రెహ్మాన్ గౌరవార్థం వీధులకు పేర్లు పెట్టారు. "ఫ్రెండ్స్ ఆఫ్ రెఫ్యూజీస్ ఆఫ్ ఈస్టర్న్ యూరోప్" (F.R.E.E ఆఫ్ చికాగో) సంస్థ ప్రధాన కార్యాలయం డెవాన్‌లో ఉంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత ఇక్కడికి వచ్చే అక్కడి యూదులకు ఈ కేంద్రం సాయపడుతుంది. డెవాన్ దేశీ కారిడార్ ఉత్తర అమెరికాలోనే అతిపెద్ద కమ్యూనిటీలలో ఒకటి. కాలిఫోర్నియాలో ఉన్నట్టే ఇక్కడా మన సంస్కృతీ సంప్రదాయాలను చూడవచ్చు. దక్షిణాసియా దుకాణాలు, రెస్టారెంట్లు, కిరాణా కొట్లు, పటేల్ బ్రదర్స్ వంటి షాపులు, వెజ్, నాన్ వెజ్ హోటళ్లకు, వివిధ దేశాల విద్యాసంస్థల కార్యాలయాలకు పెట్టింది పేరు. డెవాన్ అవెన్యూ షెరిడాన్ రోడ్, కెడ్జీ అవెన్యూ మధ్య బస్ సర్వీసు ఉంది. 36 బ్రాడ్‌వే, 88 హిగ్గిన్, 151 షెరిడాన్ బస్సులు కనిపించాయి. ఇవన్నీ డౌన్ టౌన్‌కి వెళ్లే బస్సులు.

**బుందోఖాన్ పాకిస్థాన్ రెస్టారెంట్ ఎట్లుందంటే...**

ఈ రోడ్డు మీదుగా మిచిగన్ బీచ్ వరకు వెళ్లాం. అక్కడి నుంచి అబ్రహాం లింకన్ నేషనల్ పార్క్‌కి వెళ్లి వచ్చే సరికి చీకటి పడింది. మళ్లీ డెవాన్ రోడ్డుకెళ్లి ఏదైనా పాకిస్తాన్ రెస్టారెంట్‌కి వెళితే బాగుంటుందన్పించింది. మా పిల్లల్ని అడిగితే రెండు పేర్లు చెప్పారు. ఒకటి గరీబ్ నవాజ్ మరొకటి బుందో ఖాన్ రెస్టారెంట్. ఇక్కడికొచ్చి కూడా గరీబుగా ఉండడమెందుకని బుందోఖాన్‌కి వెళ్లాం. వెస్ట్ రిడ్జ్ రోడ్డులో ఉంది. ఆ హోటల్లోకి వెళ్లాం. నలుగురు పెద్దవాళ్లం, ఇద్దరు పిల్లలని చెబితే ఓ ఐదు నిమిషాల తర్వాత ఓ టేబులు, పిల్లలకోసం ప్రత్యేకంగా రెండు ప్రత్యేక కుర్చీలు వేశారు. పిల్లలు పడిపోకుండా వాటిల్లోనే కూర్చబెడతారు. కూల్ డ్రింక్స్, జ్యూస్ తప్ప మరేవి ఉండవని చెప్పారు. పాకిస్థాన్ డ్రింక్ ఏముందని అడిగితే అదేదో పకోలా అని ఓ డ్రింక్ ఇచ్చారు. కోక్‌కి కొంచెం భిన్నంగా ఉంది. నిప్పుల కుంపటి మీద లాంబ్ చోప్స్, చికెన్ టిక్కా, బటర్ నాన్, పాకిస్థానీ స్పెషల్ బిర్యానీ తెచ్చి పెట్టారు. తిన్నంత తిని మిగతావి మూటకట్టుకుని ఇంటికి చేరాం.

కుక్–టు–ఆర్డర్ రెస్టారెంట్ ఇది. బార్బిక్యూ వీళ్ల ప్రత్యేకత. కస్టమర్స్‌కి ఏ ఇబ్బంది లేకుండా సేవలందిస్తారు. ఒకటికి రెండుసార్లు ఇంకేమైనా కావాలా అని అడుగుతారు. మీరెప్పుడైనా చికాగో వెళితే కచ్చితంగా మన గాంధీ మార్గ్‌ను తప్పని చూసిరండి. మంచి అనుభూతి కలుగుతుంది.

# కార్మిక శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు, జర్నలిస్టులకు గృహవసతి

OFFICE OF THE COIMMISSIONER OF LABOUR, AP: VIJAYAWADA

**Memo No D/ 9185128 /2024-I-LBRCOMMR** **Dated: 02-08-2024**

Sub:- Labour Department - Construction of LIG/MIG Houses for Journalists & Industrial Workers taken up by Housing Department — Certain information –Requested- Regarding.

Ref:- Lr No 1997/APSHCL/E&P/LIG/mig/2024, DATED 01-08-2024 of State Housing Corporation Limited, Nirmana Bhavan, Plot No 11&12, Autonagar, Vijayawada.

<><>

All the Deputy Commissioners of Labour and District Incharge Officers in the State are informed that the Government of AP has taken a decision to construct LIG/MIG Houses to Low Income and Middle Income Group People in the State of Andhra Pradesh. Further it was also decided to take- up Housing Colonies for both Journalists and Industrial Workers across the State of A.P.

In view of the above, the Managing Director A.P.State Housing Corporation Limited, Vijayawada has requested for certain information so as to proceed with the Housing Scheme.

Therefore all the Deputy Commissioners of Labour & District Incharge Officers are requested to furnish the following information pertaining to their District:

1. No of Industrial Clusters/Estates in the District duly mentioning the places of location.
2. List of Industrial Workers in each Industrial Estates in each District.
3. List of Industrial Workers seeking Housing in each Industrial Estates.
4. List of other lands/plots available for taking up Housing Scheme for Industrial Workers.
5. List of Associations if any and their details.

All the DCLs and the District Incharge Officers are requested to furnish the above information by 06.08.2024 without fail.

Sd/-S.Laxminarayna
Joint Commissioner of Labour

To
All the Deputy commissioners of Labour in the State
All the District Incharge Officers in the State

Copy to All the Joint Commissioners of Labour in the State.

Forwarded by Order
Superintendent

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక శాఖ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు, పారిశ్రామిక కార్మికులకు గృహవసతి కల్పించేందుకు అవసరమైన సన్నాహాలు ఆరంభించింది. అందుకు వీలుగా కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఆగస్టు 2వ తేదీన రాష్ట్రంలోని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్లకు, జిల్లాల కార్మిక శాఖ అధికారులకు ఒక సర్క్యులర్ పంపించారు. రాష్ట్రంలోని అల్పాదాయ, మధ్యఆదాయ వర్గాలైన వర్కింగ్ జర్నలిస్టులకు, పారిశ్రామిక కార్మికులకు హౌసింగ్ కాలనీలు ఏర్పాటు చేయాలనేది ఈ సర్క్యులర్ ఉద్దేశం. ఈ గృహవసతి పథకం అమలుచేసేందుకు అవసరమైన ప్రాథమిక సమాచారం సేకరించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కార్మిక శాఖకు లేఖ రాశారు. అందునిమిత్తం జిల్లాల కార్మికశాఖ అధికారులకు జాయింట్ కమిషనర్ సమాచారం పంపించారు.

రాష్ట్రంలో పారిశ్రామిక వాడలు / ఎస్టేట్‌లు ఏ ఏ ప్రాంతాల్లో ఉన్నాయో వాటి సమాచారం తెలియజేయాలి. ప్రతి జిల్లాలోని పారిశ్రామిక వాడల్లో ఎంతమంది పారిశ్రామిక కార్మికులు పనిచేస్తున్నారో ఆ జాబితాను పంపించాలి. ప్రతి పారిశ్రామికవాడలో ఎంతమంది పారిశ్రామిక కార్మికులు గృహవసతి కోరుకుంటున్నారో సమాచారం తెలియజేయాలి. వారికి గృహవసతి నిమిత్తం అందుబాటులో ఉన్న భూముల వివరాలను తెలియజేయాలి. పారిశ్రామిక కార్మికుల సంఘాల వివరాలను, జాబితాను తెలియజేయాలి. ఈ సమాచారాన్ని తక్షణమే కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని జాయింట్ కమిషనర్ పంపించిన లేఖలో పేర్కొన్నారు.

**వర్కింగ్ జర్నలిస్టుల మాటేమిటి?**

రాష్ట్ర గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కార్మిక శాఖ వెంటనే స్పందించి సమాచార నిమిత్తం జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది. వర్కింగ్ జర్నలిస్టుల విషయంలో ఎవరికి ఆదేశాలు ఇచ్చారు, వారు ఏ విధంగా స్పందిస్తున్నారో ఇప్పటివరకు సమాచారం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కో జర్నలిస్టుకు మూడు సెంట్ల స్థలం ఇచ్చేందుకు నాటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమాచార శాఖ దాదాపు 11 వేల మంది జర్నలిస్టుల నుంచి గృహవసతి నిమిత్తం దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్రంలోని జర్నలిస్టులు ఇంటిస్థలం కేటాయింపు గురించి ఆశగా ఎదురుచూస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కూడా ఈ మేరకు తన ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చింది. ఆ హామీ అమలు ఆచరణకు నోచుకునేందుకు ఎంత సమయం పడుతుందోనని జర్నలిస్టులు ఆలోచనలో ఉన్నారు



కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో బాధిత జర్నలిస్టులకు చెక్కుల పంపిణి



గోలుకొండ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అనకాపల్లి ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశ సందర్భంగా ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను సత్కరించిన దృశ్యం



విశాఖపట్నం జివిఎంసి కమిషనర్ పి. సంపత్ కుమార్ ఐఏఎస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విశాఖ జిల్లా అధ్యక్షులు పి. నారాయణ, కార్యదర్శి జి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శివప్రసాద్, ఎపిబిజెఎ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, మల్ల దేవ త్రినాథ్, మానాపురం సురేష్ కుమార్ ఇతర కార్యవర్గ సభ్యులు



# సీతారాం ఏచూరికి నివాళి

కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ(ఎం) ప్రధానకార్యదర్శి, పీపుల్స్ డెమోక్రసీ సంపాదకుడు, రచయిత, కాలమిస్టు సీతారాం ఏచూరి సెప్టెంబరు 12వ తేదీ కన్నుమూశారు. ఆయన మృతి దేశ వామపక్ష ఉద్యమానికి, రాజకీయ ప్రత్యామ్నాయ మార్గదర్శనానికి తీరనిలోటు. కాలమిస్టుగా, పత్రికా సంపాదకునిగా ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.కె.పాండే, ఎన్.కొండయ్య, కోశాధికారి ఎ.అమరయ్య, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ కన్వీనర్లు వి.శ్రీనివాసరావు, కె.మునిరాజులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

**ఏచూరి జీవిత విశేషాలు**

సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. వీరి మేనమామ మోహన్ కందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో 1970లో సీబీఎస్‌ఈ హయ్యర్ సెకండరీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు.

జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం జర్నలిస్టు సీమా చిశ్తీని వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం. విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఐ(ఎం)లో చేరారు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారు.

1984లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఆయన 1992లో ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఐ(ఎం) మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018 హైదరాబాద్ మహాసభలోనూ, 2021 కోజికోడ్ మహాసభలోనూ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ప్రజాసమస్యలపై గళం విప్పుతూ.. ప్రజాసమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు.

1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలక పాత్ర పోషించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ఏచూరిది ముఖ్య భూమిక. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు. ఆ పార్టీ అధికారిక పత్రిక పీపుల్స్ డెమోక్రసీ పత్రికకు సుదీర్ఘకాలం సంపాదకులుగా పనిచేశారు.